







నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 4, జూలై, 2025




# పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను చెల్లించండి

- పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి బట్టి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ఆఫీస్ ముట్టడి
- అక్రమంగా పి డి ఎస్ యూ జిల్లా నాయకులను అరెస్ట్ చేసిన పోలీస్ స్టేషన్ తరలింపు
- పి.డి.ఎస్. యు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయల విషయంలో స్పందించకుండా విద్యార్థులకు మొండి చేయి చూపిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంపై విద్యార్థులు రాజీలేని పోరాటానికి సిద్ధపడాలని పి డి యస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ అన్నారు. పి డి యస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్, 8000వేల కోట్లు బెస్ట్ అవైలబుల్ 200ల కోట్లు బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలి ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి డి యస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల ఆఫీస్ ముట్టడించిన పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా బృందంన్ని అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలిండాన్ని సమాజం ఖండించాలన్నారు.

2లో



# ఖమ్మం నగరానికి ధీటుగా మండల హెడ్ క్వార్టర్ అభివృద్ధి....

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి

- గత 18 నెలల కాలంలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి 1500 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు
- కూసుమంచి మండలంలో 5.5 కోట్లతో జూనియర్ కళాశాల నిర్మాణం
- ఆర్థిక పరిస్థితి బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు
- కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రిపొంగులేటి

7లో





# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల అమలు..

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల

- రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

6లో

# వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



- ఆసుపత్రులు సూపరింటెండెంట్లు, నర్సింగ్ సూపర్డెంట్లు, ఫార్మాసిస్టులతో ప్రత్యేక సమావేశం
- విష జ్వరాల నేపథ్యంలో వైద్య సిబ్బందికి పలు సూచనలు

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్‌న్యూస్)- జిల్లాలో భారీ వర్షాలు నేపథ్యంలో రాబోయే రోజుల్లో విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందున ఆసుపత్రి సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్ లకు ఆదేశాలు ఇచ్చారు. అన్ని రకాల మందులు, రీఏజెంట్లు, టెస్టింగ్ కిట్లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. వివిధ హెూదాల్లో ఉన్న వైద్య సిబ్బంది సమయపాలన పాటించి 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. ఇప్పటికే అన్ని ఆసుపత్రులలో కావాల్సిన మందులు రీఏజెంట్లు ,మౌలిక వసతులు, ఆధునిక యంత్రాలు ఏర్పాటు చేసిన క్రమంలో రాబోయే రోజుల్లో రోగులను ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని సూచించారు.



2వ పేజీలో...



# పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను విస్మరించడం సరైన పద్ధతి కాదు.!

- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వైఖరి వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం..
- రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్, డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య..

2లో

# మనవడి బారసాలకు మంత్రి తుమ్మలను ఆహ్వానించిన మాజీ జెడ్పిటిసి పైడి



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు మనవడి బారసాల ఈనెల 13వ తేదీన గంగారం వాసిరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరుపుతున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుకు మొదటి ఆహ్వాన పత్రికను పైడి వెంకటేశ్వరరావు గురువారం అందజేశారు.

2వ పేజీలో...

# పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను చెల్లించండి

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుందని వారు అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన ఎనిమిది వేల కోట్ల రూపాయల బెస్ట్ అవైలబుల్ రెండు వందల కోట్లు ఫీజుబకాయలను చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని గత కేసీఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే నేటి రేవంత్ రెడ్డి సర్కార్ కు పడుతుందని వారు హెచ్చరించారు. ప్రభుత్వ కాలేజీ లో చదివివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వ విద్యాసంస్థల లో చదివే విద్యార్థులకు ఉచిత బస్సు పాస్సులు ఇవ్వాలన్నారు. నెల నెలా ప్రజాప్రతినిధులకి జీతాలు చెల్లించే ప్రభుత్వం విద్యార్థులకు ఎందుకు మొండి చేయి చూపిస్తుందని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వ హయాంలో రాష్టంలో విద్యారంగా పరిస్థితి ధరణంగా ఉందిఅని చెప్పినా ఏమాత్రం పట్టింపు లేని రేవంత్ రెడ్డి పాలన ప్రజాపాలన ఏవిధంగా అవుతుందని వారు అన్నారు. ఇంటర్,డిగ్రీ,ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ రాకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజులు చెల్లిస్తేనే ఇస్తామని ఒత్తిడి చేస్తున్నా ప్రభుత్వం నుండి ఏమాత్రం స్పందన లేకపోవడం బాధాకరమని రియంబర్స్మెంట్ పథకాన్ని నిర్లక్ష్యం చేసి భవిష్యత్తులో ఎత్తివేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల ప్రయత్నాలు కొనసాగిస్తుందని వారు తెలిపారు. నేడు విద్యావ్యవస్థ కోలుకోలేని విధంగా తయారయింది అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఖమ్మం జిల్లా కేంద్రంగాఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు,జర్నలిస్ట్ పిల్లలకు 50 శాతం ఫీజు లు రాయితీ ఇవ్వకుండా విద్యా ప్రమాణాలు పాటించకుండా సంపాదనే లక్ష్యంగా విద్యా వ్యాపారానికి పాల్పడుతూ పేద వర్గాల వద్ద అధిక మొత్తంలో డొనేషన్ల పేరుతో ఫీజులను గుంజుతూ పేదల రక్తాన్ని జలగల్లా పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బెస్ట్ అవైలబుల్ ఫీజులను తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, జిల్లా నాయకులు వినయ్, కార్తీక్, పృథ్వి, సురేష్, నసీర్, చందు, అశోక్, ప్రసాద్, పేర్ల వెంకటేష్, నరేంద్ర ర్, వరుణ్, సంతోష్, అఖిల్ స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను విస్మరించడం సరైన పద్ధతి కాదు.!





**దుమ్ముగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలను విస్మరించి, వలస రాజకీయ నాయకులు చేతిలో పార్టీని అప్పగించడం సరైన పద్ధతి కాదని భద్రాచలం మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ చైర్మన్ జిల్లా డిసిసి అధ్యక్షులు వీరయ్య పేర్కొన్నారు.గురువారం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా తెలంగాణ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వైఖరి మారాలని ఆయన ప్రవర్తనతో కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కాకుండా ప్రజల విశ్వాసానికి కూడా భంగం ఏర్పడుతుందని స్థానిక ఎమ్మెల్యే పై ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు పార్టీ కోసం పనిచేసిన అసలైన కార్యకర్తలకు దూరంగా ఉంచుతూ వారిని అణచివేతకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యే వలస కాంగ్రెస్ వ్యక్తి అని అన్నారు. ఆయన ప్రవర్తన వల్ల నియోజవర్గంలో అసలైన కాంగ్రెస్ కార్యకర్తలు నలిగిపోతున్నారని రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం వాటిలే అవకాశం ఉందన్నారు. మండలంలో కాంగ్రెస్ వ్యతిరేక వర్గాలపై మంత్రివర్గ స్థాయిలో పరిష్కారం కోరుతానని కార్యకర్తలకు తెలిపారు. ఈ మేరకు సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు సమస్యలపై తెలపగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రగలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్, వరద ముంపు సమస్యలపై తగిన ప్యాకేజీ తీసుకురావడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో మాట్లాడి పరిష్కారం సాధిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎన్నికైన నల్లపు దుర్గాప్రసాదను మండల నాయకత్వంతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భద్రాది కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ రవికుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పూజారి సూర్యచంద్రరావు, మండల అధ్యక్షులు వీరమాచినేని వినిల్, మండల ఉపాధ్యక్షులు నటరాజ్ స్వామి, తెల్లం హరికృష్ణ, సీనియర్ నాయకులు అప్పల్ రెడ్డి, తమ్మల వెంకటేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు మద్ది కుమారి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ది ప్రవీణ్ , సందీప్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రశాంతి, నవీన్, లావణ్య, మైనార్టీ సెల్ నాయకులు మున్నా, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న జరిగే సమ్మెను విజయవంతం చేయండి

### సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జెఏసి నాయకుల పిలుపు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 9వ తేదీన జరగనున్న దేశవ్యాపిత ఒక్కరోజు సార్వత్రిక సమ్మెలో సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.గురువారం కొత్తగూడెం కార్పోరేట్ హెడ్ ఆఫీస్ ఇల్లందు బంగ్లోస్ వద్ద కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్ ల ను జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఐఎన్ టియుసి నుండి ఆల్బర్ట్. ఏఐటియుసి నుండి ఎర్రగాని కృష్ణయ్య, సిఐటియు నుండి భూక్య రమేష్, టియుసిఐ నుండి పి సతీష్ లు పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరగక కాంట్రాక్ట్ కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాల అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలో నరేంద్ర మోడీ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అత్యంత దుర్మార్గంగా రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించే స్తుందని విమర్శించారు. పోరాడే హక్కును, సమ్మె చేసే హక్కును, వేతనాల కోసం పోరాడే హక్కులను లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రైవేటు పెట్టుబడుదారులకు దోచిపెట్టడానికి, సింగరేణి బొగ్గు బావులను బడా పెట్టుబడు దారులకు అప్పజెప్పడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. కార్మికుల పనిగంటలను పెంచి శ్రమదోపిడికి పాల్పడే ప్రయత్నాల ను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి, ప్రభుత్వ రంగాన్ని రక్షించుకోవడానికి జరగనున్న సమ్మెలో సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కిష్టాపర్. ఐఎన్ టియూసి నాయకులు పితాంబరం, ఎస్ రాము,టి నాగయ్య ఎం చంద్రశేఖర్ ఐఎఫ్టియూసీ నాయకులు సైమన్, శ్రీను, టీజీబిజికేఎస్,డిపార్ట్మెంట్ల కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి

మొదటి పేజీ తరువాయి

అదేవిధంగా ఆసుపత్రులలో ఎటువంటి చిన్న చిన్న సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి తగిన పరిష్కార ఏర్పాట్లు తాను చేస్తానని, అవసరమైన నిధులు మంజూరు కి ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. ఆసుపత్రిలో ఇన్సులిన్, మలేరియా మందులు అందుబాటులో లేవని వాటి గురించి వైద్య సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా రాష్ట్ర అధికారులతో మాట్లాడి వాటిని అందుబాటులోకి తీసుకొనిరాడానికి ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, ఫార్మసిస్టులు, నర్సింగ్ సూపరింటెండెంట్ లు, శానిటేషన్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# మనవడి బారసాలకు మంత్రి తుమ్మలను ఆహ్వానించిన మాజీ జెడ్పిటిసి పైడి

మొదటి పేజీ తరువాయి

తుమ్మల ముఖ్య అనుచరుడు పైడి మనవడి బారసాల కార్యక్రమం ఆహ్వాన పత్రిక అందుకున్న మంత్రి తుమ్మల ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఆయన ఇంటే జరుగుతున్న శుభ కార్యక్రమంలా ఆయన మోములో ఆనందం కనిపించింది.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని గంగారం లోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సులానగర్ ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి కందులదినేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు చర్మ సంబంధితమైన వ్యాధులు ఉన్న పిల్లల బట్టలు, డెటాల్ లో ఉతికి బాగా ఎండకు ఎండిన తర్వాతనే, ఉపయోగించాలని ఒకరు వాడిన బెడ్ షీట్స్, టవల్స్ బట్టలు ఎట్టి పరిస్థితుల్లో మరొకరు వాడరాదని, పిల్లలకు సూచించారు. 56 మంది విద్యార్థులకు సికిల్ సెల్ ఎనీమియా నిర్ధారణ కొరకు ,స్క్రీనింగ్ పరీక్షలు కూడా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి దేవా,సూపర్వైజర్ పోరండ్ల శ్రీనివాస్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు శైలజ, హారిక, ధనసరి రాంబాబు, ప్రధానోపాధ్యాయులు జగన్, వార్డెన్ కిషన్ ,ఉపాధ్యాయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠధామమునకు రహదారి ఏర్పాటు చేయాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని కిష్టారం గ్రామ ప్రజలకు సంబంధించిన వైకుంఠధామంనకు రహదారి ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు.కర్మకాండ చేయాలంటే వాగు దాటి వెళ్ళాలని,వాగుకు అవతలి ఒడ్డుకు వైకుంఠధామం ఏర్పాటు చేశారని తెలిపారు. దయానియా పరిస్థితిలో వాగు దాటటానికి, ఎడ్ల బండ్లు , ట్రాక్టర్లు ఉపయోగించాల్సి వస్తుందన్నారు. ప్రజా ప్రతినిధులు,ఉన్నతాధికారులు మామొర ఆలకించి, మాకు వంతెనను ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలు (దొర) చింత జోగయ్య, (పటేల్) జబ్బ జోగయ్య , మాజీ ఎంపీపీ. పాయం లక్ష్మీ నర్సు, బొల్లి కృష్ణ, చింత రాంబాబు, వేప లక్ష్మయ్య, చింత నాగేశ్వరరావు, కంగలభద్రయ్య తదితరులు కోరారు.

# వైద్య శిబిరం బ్యానర్ ఆవిష్కరించిన ఎస్పి రోహిత్ రాజు




**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)-** వికాస తరంగిణి కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య వికాస్ కార్యక్రమం శుక్రవారం రేగళ్ల గ్రామంలో ఉచిత క్యాన్సర్ శిబిరం నిర్వహించబడుతుందని లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి.రోహిత్ రాజు హాజరవుతున్నారని తెలిపారు.ఈ మేరకు గురువారం వైద్య శిబిరం బ్యానర్ ఆవిష్కరించిన ఎస్పి రోహిత్ రాజు ఆవిష్కరించారు. కావున ఈ క్యాన్సర్ క్యాంప్ ని మహిళలందరూ ఉపయోగించు కోవాల్సిందిగా వికాస తరంగిణి కోఆర్డినేటర్ గుంటూరి రమాదేవి, సభ్యులు రాజ్యలక్ష్మి, పూర్ణ మొబైల్స్ యజమాని యెల్దండి పూర్ణచందర్ రావు కోరారు.

# పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మండల పరిధి లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల కోసం ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం ప్రారంభించారు. పట్టణంలోని మెయిన్ రోడ్ హైస్కూల్, జేబీఎస్ హై స్కూల్లలో నీ విద్యార్థులకు ముఖ్య అతిథిగా హాజరైన కనకయ్య పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని, చదువులో రాణించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు నుదృష్టిలో పెట్టుకొని ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య మహాసభకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ధారా రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నాగేష్ కుమార్, ఇల్లందు మండల, పట్టణ, యువజన అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, కండె రమేష్, గౌరిశెట్టి పురుషోత్తం, పల్లెర్ల చంద్రశేఖర్, తాటిపల్లి సుబ్బారావు, యెలుగూరి మల్లికార్జున్, మధుబాబు, సతీష్, ఆనందరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు రవికిరణ్, రాచర్ల వెంకటేశ్వర్లు, బసవయ్య, దివ్వెల నాగేశ్వరరావు, దార ధీరజ్, పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ రాంబాబు, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాల దిక్సూచి ఏఐఎస్ఎఫ్

**విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం అవ్వండి**

**విద్యా కాషాయీకరణ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం**

**పెండింగ్ స్కాలర్షిప్, ఫీజురీయింబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్**






**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** విద్యార్థి ఉద్యమాల దిక్సూచి ఏఐఎస్ఎఫ్ అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ జిల్లా మహాసభ నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ అరుణ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ బ్రిటిష్ పరాయి పాలకుల చెర నుండి భరతమాత విముక్తి కోసం విద్యార్థులను అందరిని ఒక్క తాటిపైకి తీసుకురావటానికి లక్నో నగరాన బెనారస్ విశ్వవిద్యాలయంలో 1936 ఆగస్టు 12న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భవించిందని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం అనంతరం విద్యారంగ సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా ఆనాటి నుండి నేటి వరకు సమరశీల ఉద్యమాలు కొనసాగిస్తున్న ఈ దేశ ప్రథమ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో విద్య ఉపాధి హక్కుల సాధనకై సమరశీల పోరాటాల కు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం వలన పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడుతుందని కేవలం డబ్బున్న వాడే విద్యను అభ్యసించే రోజులు రాబోతున్నాయని ఇటువంటి విద్యా వ్యతిరేక నూతన విద్యా విధానాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా దళిత గిరిజన మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో పుట్టిన ప్రతి బిడ్డకు సమానమైన విద్యను అందించాలని డిగ్రీలు పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్(బిఎన్ఈజిఏ) అమలు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్షిప్, రియింబర్స్మెంట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల రామకృష్ణ మాట్లాడుతూ పూర్తిస్థాయి వార్డెన్లు లేక సంక్షేమ హాస్టల్లో సమస్యలతో విలయతాండనం చేస్తున్నాయని సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో విద్యారంగం తీవ్రంగా నష్టపోయిందని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందన సమస్యల నిలయంగా ఉన్నాయని నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.వర్క అజిత్, యూ హరీష్, షాహిద్, రణధీర్ అధ్యక్షతన జరిగిన మహాసభలో మాజీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే చాంద్ పాషా, జిల్లా కార్యదర్శి ఎస్ కే పహీమ్ దాదా, అధ్యక్షుడు జర్పుల ఉపేందర్, గుండాల సుజన, పవన్ సాయి, నాగేంద్ర బాబు, బతుల సాయి, వినయ్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన టియుసిఐ

**సమ్మెను జయప్రదం చేయ్యాలని కార్మికులకు పిలుపు**

**సమ్మె నోటీసు ను ఎంపిడిఓ కు అందచేసిన టియుసీఐ నాయకులు**




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** కార్మిక సంఘాలు ఈనెల 9న దేశ వ్యాప్త సర్వత్రిక సమ్మె కు పిలుపునిచ్చాయి.మండల కేంద్రంలో టియుసీఐ నాయకులు సమ్మె గోడ పత్రికలను గురువారం ఆవిష్కరించారు. సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసీఐ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు,తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు.తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 9 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు ను యూనియన్ నాయకులతో కలిసి జూలూరుపాడు ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డికి అందచేసారు.అనంతరం గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసేందుకు పునుకుందన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, సాధించిన హక్కును హరిస్తూ మొండిగా వ్యవహరిస్తుందన్నారు. వాటి స్థానాల్లో 4 లేబర్ కోడ్ లను అమలు చేయడానికి తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. గ్రామపంచాయతీలలో కార్మికులకు జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, వేతనాలు అందక కార్మికుల కుటుంబాలు గడవని పరిస్థితి నెలకొందన్నారు. ఇవ్వని స్థితి ఉన్నదని విమర్శించారు. సంఘటిత అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈనెల 9న దేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మె పిలుపునిచ్చాయనీ, ఈ సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుసీఐ ఏరియా ఉపాధ్యక్షుడు రాయల సిద్ధు,యూనియన్ మండల అధ్యక్షులు నాగు,కార్యదర్శి ధన్వంతరావు, ఉపాధ్యక్షులు వినోద్, కార్మిక నాయకులు గంధం చంటి,నిమ్మటూరి శ్రీను, మహేష్, జబ్బార్, కళ్ళెం శ్రీను,మంగిలాల్,నాగుల్ మీరా, హుస్సేన్, ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేంజర్‌ను సత్కరించిన మాజీ జెడ్పీటీసి పైడి



**దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్) –** నూతనంగా దమ్మపేట అటవీ రేంజర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును గురువారం ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి, పైడి వెంకటేశ్వరరావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ క్రమంలోనే 2006వ సంవత్సరం నుండి 2011 వ సంవత్సరం వరకు మండల పరిధిలోని నాగుపల్లి సెక్షన్ ఆఫీసర్ గా పని చేసిన శ్రీనివాసరావు నేడు రేంజర్ గా దమ్మపేటలో బాధ్యతలు స్వీకరించడం పట్ల మాజీ జెడ్పిటిసి పైడి హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. రేంజర్‌ని సత్కరించిన వారిలో మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జయరాం తదితర అటవీ అధికారులు ఉన్నారు.

# వంగల శ్రీనివాస్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం, మడత వెంకట్ గౌడ్



**ఇల్లందు సూర్యా (మేజర్ న్యూస్) –**ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన సింగరేణి సీనియర్ మేనేజర్ ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ ఆఫీసర్ వంగల శ్రీనివాస్ దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.అనంతరం కోరం కనకయ్య, మడత వెంకట్ గౌడ్ లు మాట్లాడుతూ వంగల శ్రీనివాస్ సింగరేణి సంస్థ లో చేరి అంచలంచెలుగా ఎదుగుతూ ఉన్నత స్థాయి ఆఫీసర్ గా కంపెనీకి సేవలు అందించాలని, అంతేకాకుండా తన క్రింది స్థాయి కార్మికులతో మంచి సంబంధాలు ఏర్పరచుకొని సంస్థ అభివృద్ధి కోసం కృషి చేశారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ జూనియర్ కళాశాల అధినేత నాగిరెడ్డి, చిట్టిబాబు, చిల్లా శ్రీను, సీనియర్ జర్నలిస్ట్ కిరణ్, ఏక్తా భవన్ సభ్యులు కోటగిరి రాజు, మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటా- వనమా రాఘవ



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలం లోని రామాంజనేయ కాలనీ గ్రామ పంచాయతీకి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ దుర్గేష్ వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వనమా రాఘవ మాట్లాడుతూ కార్యకర్తలకు ఎ కష్టం వచ్చిన వారికి అండగా ఉంటానని, వనమా కుటుంబం ప్రజాసేవకే అంకితం అని అన్నారు. రాఘవ వెంట మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మిడి రమాకాంత్, బొందుగుల శ్రీధర్, అచ్చ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** వర్షాకాలం సమయంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమతంగా ఉండి ప్రజలకు సరైన వైద్యం అందించాలని బహుజన్ సమాజ్ పార్టీ, ఇల్లందు నియోజకవర్గం ఇంచార్జి కాంపాటి నరేష్ కోరారు.గ్రామాలలో హెల్త్ క్యాంపులు పెట్టి, ప్రతి ఇంటిలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలనీ, వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహనా కల్పించాలన్నారు. ఈ వర్షాకాల సీజన్లో డెంగీ, మలేరియా జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులు క్లీన్ చేస్తూ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలన్నారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి దోమతెరలు పంపిణీ చేయాలనీ,గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో పర్యటించి కావలసిన మందులను సరఫరాచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని అయన కోరారు.

# విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

## ట్రైనీ ఐఏఎస్ అధికారి శౌరక్ శర్మ



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)** – విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ట్రైనీ ఐఏఎస్ అధికారి శౌరక్ శర్మ అన్నారు. మండల కేంద్రమైన బూర్గంపాడులోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువులను ఇష్టపడే చదివితే ఉన్నతమైన స్థానాలకు చేరుకోవచ్చని అన్నారు. విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ రాజగోపాల్, ఐటిసి పి.ఎస్.పి.డి.అడ్మి నిస్ట్రేటివ్ మేనేజర్ చంగల్రావు, బిఎంఎస్ జనరల్ సెక్రటరీ వై వెంకటేశ్వర్లు, పాఠశాల కార్యద ర్శి పొదిల. పుల్లయ్య, ప్రధాన ఆచార్య లు రెడ్డి నాగమల్లేశ్వరి, ఆచార్యులు బర్ల జయరాణి, కణసాని ఆమని తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి



**బూర్గంపాడు సూర్య (మేజర్‌న్యూస్)**– ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని సారపాక సిపిఎం కార్యాలయంలో అనసూర్య అధ్యక్షతన జరిగిన సిఐటియు మండల కమిటీ సమావేశంలో నర్సారెడ్డి మాట్లాడారు. కార్మికులు ఎన్నో త్యాగాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోర్డ్ గా తీసుకొచ్చి కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికులకు తీరని అన్యాయం చేసిందని ఆయన అన్నారు. వెంటనే ఈ లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు, అన్ని రంగాల ప్రజలు అన్ని రంగాల కార్మికులు ఈ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో భవన నిర్మాణరంగా గౌరవ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం, సిఐటియు మండల కమిటీ సభ్యులు ఎస్. శ్రీను, కాంట్రాక్టు యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల సేల్ పాయింట్‌ను ప్రారంభించిన సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – రైతులకు ఎరువులు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో మండల పరిధిలోని నాచారం గ్రామంలో కోపరేటివ్ సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు ఆధ్వర్యంలో ఎరువుల సేల్ పాయింట్ ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘవరావు మాట్లాడుతూ మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయానికి రైతులు వెళ్లి ఎరువులు తీసుకోవాలంటే దూరం అవుతుందని ఆలోచనతో నాచారం గ్రామంలో ఎరువుల సేల్ పాయింట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న రైతులు నాచారంలో ప్రారంభించిన దుకాణం వద్దకు వచ్చి ఎరువులను కొనుగోలు చేసుకోవచ్చనని దీనివలన రైతులకు ఎరువుల రవాణా ఖర్చులు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎర్ర గొర్ల రాధాకృష్ణ, (రాదయ్య ) ఎల్లిన మురళి, ఎర్రా వసంతరావు, మాజీ ఎంపీటీసీ గూడపాటి వెంకటరావు, సొసైటీ డైరెక్టర్ ఆబోతు చెన్నకేశవరావు,సొసైటీ కార్యాలయ సిబ్బంది భూక్య శీను,తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)**– ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా గురువారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు.అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్, పాల్గొన్నారు.

# భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మనోవికాసం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)** – భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మనోవికాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. కొత్తగూడెం రైటర్ బస్తీలోని భవిత కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవిత కేంద్రంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నిర్వహణ విధానాలు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. అనంతరం కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ముచ్చటించి వారికి అందుతున్న శిక్షణ, కల్పిస్తున్న సౌకర్యాలు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నాను. దివ్యాంగ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లలో అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుగా భవిత కేంద్రాలు ఉపయోగపడుతు న్నాయని,ప్రత్యేక అవసరాలు గల పిల్లల బోధన కోసం అవసరమైన అన్ని పరికరాలు, స్టడీ మెటీరియల్ తెప్పించాలని ఆదేశించారు. రెయిలింగ్, ర్యాంపు రాంప్ వంటివి పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. ఫిజియోథెరపిస్టు కచ్చితంగా కేంద్రానికి వచ్చేలా చూడాలని అన్నారు. భవిత కేంద్రంలో విద్యార్థుల నైపుణ్యాలను తీర్చిదిద్ది ప్రత్యేక పాఠశాల నుండి సాధారణ పాఠశాల కు పంపడానికి చేస్తున్న కృషికి సిబ్బందిని అభినందించారు. ప్రత్యేక అవసరాల పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

## రూ 12 లక్షల విలువ గల క్రీడా దుస్తులు అందజేత



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** – గిరిజన సంక్షేమ శాఖ క్రీడా పాఠశాలల్లో చదువుతున్న బాలురకు వివిధ క్రీడలలో నిష్ణాతులను చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు వారికి ప్రత్యేకమైన మెనూ అందించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం పాల్వంచ డివిజన్లోని కిన్నెరసాని క్రీడా పాఠశాలను ఆయన సందర్శించి పిడీలు, పి ఈ టి లు, కోచులు విద్యార్థులకు సాధన చేస్తున్న క్రీడలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పాఠశాలల్లో చదివే బాల బాలికలకు చక్కటి విద్యతో పాటు ప్రత్యేకమైన, వారికి ఇష్టమైన క్రీడలలో తర్ఫీదు పొంది సాధన చేయడానికి నిష్ణాతులైన కోచులు, పీడీలతో ప్రతిరోజు సాధన చేయించడం జరుగుతుందని అన్నారు. సంబంధిత పీడీలు, కోచులు విద్యార్థుల ఆట తీరును గమనించి వాటికి సంబంధించిన మెలకువలను ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి వారికి ఇష్టమైన క్రీడలలో ఆడే విధంగా చొరవ చూపాలని అన్నారు. సంబంధిత హెచ్ఎం వార్డెన్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారికి సమయానుకూలంగా ప్రత్యేకమైన మెనూ ప్రకారం భోజనము అందించాలని, ఉదయం సాయంత్రం తప్పనిసరిగా క్రీడలలో సాధన చేయించాలన్నారు. అనంతరం రూ 12 లక్షల విలువ గల 240 మంది బాలురకు క్రీడా దుస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్ నారాయణ, కోచులు, పిడిలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు హైదరాబాద్‌లో ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే సభ

## కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరండి

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)** – ఈ నెల 4తేదీన అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హైద్రాబాద్ వస్తున్న సందర్భంగా జరిగే కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి కార్యకర్తలు తరలిరావాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్ లోని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుమారు 15 వేల మందితో హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియం లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయనున్నారన్నారు. రాబోయే స్థానిక సంఘ ఎన్నికల్లో కార్యకర్తలు చేపట్టే ప్రచార కార్యక్రమాలకు దిశా నిర్దేశం చేయనున్నారని కొత్వాల అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఖర్గే తో పాటు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు రాష్ట్ర మంత్రులు పిసిసి కమిటీ సభ్యులు పాల్గొననున్నారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ డైరెక్టర్ ఎస్విఆర్కె ఆచార్యులు, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, బద్దికిషోర్, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, షేక్ చాంద్ పాషా, పులి సత్యనారాయణ, డిష్ నాగేశ్వరరావు, చింత నాగరాజు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి మాలోత్ కోటి నాయక్, వాసుమల్ల సుందర్రావు, అలెక్స్, ఓ శెట్టి సాంబయ్య, ఎస్ కె భాష, కటుకూరి శేఖర్, బోధ శ్రీలత రెడ్డి, అరుణ రెడ్డి, భవాని, బండి నాగరాజు, కొత్తపల్లి రవి, లింగయ్య నాయక్, దాసరి యాకయ్య, దేవీలాల్ ,కామాచారి, కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 5న జూలూరుపాడులో ఏఐవైఎఫ్ జిల్లా 2వ మహాసభలు

## ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుల్ మీరా



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగుల్ మీరా మాట్లాడుతూ అఖిల భారత యువజన సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెండవ మహాసభలు ఈనెల 5వ తేదీ జూలూరుపాడు మండల కేంద్రంలో నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. స్థానిక ఆర్ కె ఫంక్షన్ హాల్ లొ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ మహాసభలొ మండలంలోని యువకులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని నాగుల్ మీరా కోరారు.ఈ కార్యక్రమంలొ ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు పగడాల అఖిల్, ఏఐవైఎఫ్ నాయకులు చల్లగండ్ల సతీష్, కిలారి వినోద్, పసుపులేటి పవన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలని కాపాడండి మేడం

**– ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు విద్యాకు చట్టాన్ని అమలు చేయాలి.**

**– జై భీమ్ యూత్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి, యువ సేవా సమితి ఫౌండర్ జొన్నగట్ల రాజు , విద్యార్థి నాయకులు కలసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సత్తుపల్లి మట్టా రాగమయి దయానంద్ కి వినత పత్రం అందజేత.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బుధవారం నాడు జై భీమ్ యూత్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి జొన్నగట్ల రాజు ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు షేక్ ఇమ్రాన్, ఈదుల ప్రిన్స్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ కి ప్రభుత్వ హాస్టల్స్ వార్డెన్స్ నిర్వహణ, ప్రవేట్ పాఠశాలలో అధిక పీస్ వసూలు, ఫీజు రియంబర్స్మెంట్ పై వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ వినతిపత్రంలో ప్రభుత్వ హాస్టల్లో వార్డెన్స్ నిర్లక్ష్యం, ప్రభుత్వ సూచించిన మెనూ పట్టికను పాటించ కపోవడం, సమయానికి హాస్టల్స్ కి హాజరు అవ్వకపోవడం, హాస్టల్లో లేని విద్యార్థుల పేర్లు కూడా రిజిస్టర్ లో చూపించడం మరియు ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు ఒకటో తరగతి కి 18000 వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలను , ప్రైవేట్ పాఠశాలలో ఉద్యోగం చేస్తున్న అధ్యాపకులకు కనీసం గ్రాడ్యుయేషన్ లేకుండానే విద్యార్థులకు చదువు చెప్పడానికి తీసుకుంటున్న ప్రైవేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతు ఫీజ్ రిమర్స్ మెంట్ విడుదల చేయాలని, ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధా రపడి అనేకమైన విద్యార్థులు చదువు తున్నారని ప్రభుత్వం విడుదల చేయడానికి చొరవ తీసుకోవాలని కోరినారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలియజేయడం జరిగిందని, దానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరగా విడుదల చేస్తారని తెలిపినారు, ప్రవేట్ పాఠశాల యజమానియం మరియు ప్రభుత్వ హాస్టల్ వార్డెన్స్ ని పిలిపించి అందరితో మాట్లాడతామని తెలియజేశారు. సత్తుపల్లి శాసనసభ్యులు ఈ విధంగా స్పందించినందుకు జై భీమ్ యూత్ ఇండియా తరపున సత్తుపల్లి శాసనసభ్యులకు మరియు రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ ఇండియా నాయకులు యువ సేవా సమితి ఇంచార్జ్ షేక్ ఇమ్రాన్, విద్యార్థి నాయకులు యువసేవ సమితి ఇంచార్జ్ ఈదుల ప్రిన్స్, నరేష పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన

## –ఎమ్మెల్యే మాలోత్ రాందాస్



**వైరా సూర్య మేజర్ న్యూస్**

వైరా మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా పట్టాల పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగాశాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడి కళ సహకారం చేయాలని ఉద్దేశంతో ఏ ఒక్కరు ఈ రాష్ట్రంలో నివాస గృహం లేకుండా నివసించకూడదనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రప్రభుత్వంరాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని పెద్దలు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గార్ల ఆలోచన విధానాలతో ఈ రాష్ట్రంలో ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో అధిక సంఖ్యలో పేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడంతో పాటు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ ఈ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పోయిన కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకున్నాడు కానీ ఈ రాష్ట్రాన్ని ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తూ ప్రజా పరిపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు బురదజల్లే కార్యక్రమం చేస్తుంది. అదేవిధంగాప్రతిఒక్కరికి సంక్షేమపథకాల అందిం చడంతో పాటురాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి ముందంజలో ఉంటుందని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరిసీతారాములు,కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మాజీ మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, బిడికే రత్నం, శ్రీరామనేనితిరుపతిరావు,దర్నా రాజశేఖర్, గరిడేపల్లికిషోర్, కొప్పురావూరి శబరినాథ్, కర్నాటిహనుమంతరావు,తెళ్ళూరివీరయ్య, పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపల్ వార్డుల జాబితా విడుదల



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ మున్సిపల్ లా అమెండ్ మెంట్ ఆర్డినెన్స్ నెం. 4/ 2025 మరియు జి. ఓ నెం. 14 ద్వారా పురపాలక సంఘం ఏదులాపురం 12 పంచా యతీలు 1. బారుగూడెం,2. చిన్న వెంకటగిరి,3. గుదిమల్ల, 4. గుర్రాలపాడు,5. గొల్లగూడెం 6.ఏదులా పురం,7.మద్దులపల్లి, 8.ముత్తగూడెం,9.పెద్ద తండా, 10.తెల్లారిపల్లి, 11.పల్లెగూడెం పార్ట్ (రెడ్డిపల్లి), 12.పోలేపల్లి పార్ట్ కలిపి ఏదులాపురం మున్సిపాలిటీగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. నాటి నుంచి నేటి వరకు 12 పంచాయితీలో మున్సిపల్ అధికారుల పాలన కొనసాగుతుంది జీవో నెంబర్ 122 ద్వారా 32 వార్డుల జాబితాను విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మీడియాకు తెలిపారు. 32 వార్డులు గాను 32 మంది వార్డ్ ఆఫీసర్లు అధికారులు సిబ్బందిని నియమిస్తామన్నారు. చెత్త సేకరణ కోసం సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 12 పంచాయతీలో కలిపి 35210 మంది జనాభా ఉన్నారు. అవి ప్రస్తుతం 70 వేలకు పైగా జనాభా పెరిగింది. 12 వార్డుల్లో కలిపి ఓట్లు 44,600 ఉన్నాయి. ఒకొ వార్డుకు 1500 ఓట్లతో కలిపి వార్డులకు విభజన చేశారు.

# ఏదులాపురం హైస్కూల్లో ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం



**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండలం లోని ఏదులాపురం ఉన్నత పాఠశాల లో ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభమ య్యాయాన్ని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రం కో– ఆర్డినేటర్ బి.శివకుమారి బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు మధ్యలో చదువు మానేసి ఇప్పుడు చదువుకోవాలని ఆసక్తి ఉన్నవారు, రెగ్యులర్ గా స్కూలుకు వెళ్లలేని వారు సార్వత్రిక విద్య విధానం ద్వారా చదువుకోనే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ కల్పిస్తుందని వారు పేర్కొన్నారు. ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ఈనెల 11వ తేదీ వరకు పాఠశాలల్లో సంప్రదించి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. 10వ తరగతి ఇంటర్మీడియట్ వరకు చదువుకునే వారు కులం, ఆదాయం సర్టిఫికెట్లలతో పాటు ఆధార్ కార్డు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో దరఖాస్తు చేసుకోవచ్చని కో–ఆర్డినేటర్ బి.శివకుమారి తెలిపారు. వివరాలు కోసం 9490144028,9951727681 సెల్ నెంబర్లను సంప్రదించవచ్చని హెడ్మాస్టర్ జడ్.పి.హెచ్.ఎస్ ఏదులాపురం రూరల్ తెలిపారు.

# వివాహిత ఆత్మహత్య



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మధిర మున్సిపాలిటీ మడుపల్లి గ్రామములో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మడుపల్లి గ్రామానికి చెందిన పారా కిషోర్ –లక్ష్మి దంపతుల కుమార్తె పారా అంజలి కి 2024 సెప్టెంబర్ లో మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన తడికమళ్ళా రాము అనే వ్యక్తితో వివాహం జరిపించారు. వివాహం చేసుకున్నప్పటి నుండి రాము, అంజలిని మానసికంగా శారీరకంగా వేదిస్తూ ఉండటంతో భర్త వేధింపులు తాళలేక అంజలి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. తన కుమార్తె ఆత్మహత్యపై పలు అనుమానాలు ఉన్నట్లు తగు విచారణ చేసి న్యాయం జరిపించాలని మృతురాలు అంజలి తల్లితండ్రులు మధిర టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంజలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గర్భిణీ స్త్రీలకు పిహెచ్సిలో పరీక్షలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లంకాసాగర్ నందు డాక్టర్ సిహేచ్ కిరణ్ కుమార్ ఆధ్వర్య ంలో గర్భిణీ స్త్రీలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి మందులు పంపిణి చేశారు. రక్తం తక్కువ ఉన్నవారికి ఐరన్ సుక్రోజులు ఇంజక్షన్స్ చేశారు. 102 వెహికల్ లో ఏఎన్ సీలను గ్రామాల నుండి తీసుకుని వచ్చి తిరిగి పరీక్షల అనంతరం వారి గ్రామాలకు చేర్చారు. ప్రతి గురువారము పిహెచ్సి లంక సాగర్ నందు ఈ విధముగా గర్భిణీ స్త్రీల పరీక్షలు జరుపబడునని డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు.

# జూలై 5 నెల నెలా మెడికల్ క్యాంపు...



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

BVK, సీపీఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జూలై 5న మొదటి శనివారం మంచికంటి హాల్ లో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు , ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ , BVK మేనేజర్ వై శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి నెలా మెడికల్ క్యాంపు జరుగుతుంది అని, బిపి, షుగర్ , తదితర అనారోగ్య సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ జరుగుతుంది అని తెలిపారు. నగరంలోని ప్రముఖ వైద్యులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అని తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటలకు వరుకు మెడికల్ క్యాంపు జరుగుతుంది అని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల అమలు...

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల**

**-రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం, సూర్య బ్యూరో జూలై -03:**



అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రిగురువారం రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు .) నిధులు 50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తొలి విడతలో గుడిసెల్లో ఉన్న నిరుపేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, ఇంకా ఎవరైనా గుడిసెలలో ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు రాని పక్షంలో ప్రతిపాదనలు అందించాలని వెంటనే మంజూరు చేస్తామని, దశల వారీగా మిగిలిన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు.గ్రామంలో గుడిసెలో ఉంటున్న వారి ఫోటోలు తీసుకొని రావాలని మంత్రి తెలిపారు. గ్రామంలో నిరుపేదలైన అర్హులకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ అశోక్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, వేపకుంట్ల గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి పొంగులేటి సహకారంతో గ్రామంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

**-సమస్యల పరిష్కారం మంత్రి పొంగులేటి ధ్యేయం**

**-మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





మండల పరిధిలోని కొత్త కొత్తూరు గ్రామంలో వీధిలైట్లు లేక,గృహాలలో విద్యుత్ కనెక్షన్ లేక ఇబ్బంది పడుతున్న ప్రజల అవసరాలు చూసిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,మాజీ గ్రామ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే విద్యుత్ స్తంభాలు మంజూరు చేయించడం జరిగింది.పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ...ప్రజల ఇబ్బందులు చూసిన మంత్రి పొంగులేటి విద్యుత్ స్తంభాలు మంజూరు చేయటం జరిగిందని వెల్లడించారు.ప్రజల అవసరాలు చూసి వెంటనే స్పందించిన మంత్రి కి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్ల రాధాకృష్ణ, గ్రామ పెద్దలు,విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మధిర ఏరియా ప్రభుత్వ హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్**

**మధిర, సూర్య మేజర్ న్యూస్**



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మధిర ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ కనకపుడి అనిల్ కుమార్ సూచిస్తున్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, దోమల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. వేడి ఆహారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్నందున, సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, జ్వరం, కలరా, విరేచనాలు వంటివి ప్రబలే అవకాశం ఉంది. కాబట్టి, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు.

**పరిసరాల పరిశుభ్రత:** పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను శుభ్రం చేయాలి.

**వ్యక్తిగత పరిశుభ్రత:** చేతులు శుభ్రంగా కడుక్కోవాలి, శుభ్రమైన నీటిని మాత్రమే తాగాలి.

**ఆహారపు అలవాట్లు:** వేడి ఆహారం తీసుకోవాలి, వీధిలో అమ్మే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి.

**వ్యాధి లక్షణాలు కనిపిస్తే:** వెంటనే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడిని సంప్రదించాలి. ముఖ్యంగా సిహెచ్సి వైద్యులు సీజనల్ వ్యాధుల లక్షణాలు, నివారణ మార్గాల గురించిజ్వర సర్వేలు నిర్వహించి, వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందిస్తున్నారు.అవసరమైన వారికి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. కాబట్టి, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, ఆరోగ్యంగా ఉండాలని సూచిస్తున్నారు.

# మట్టా ఆశా కు నివాళులు అర్పించిన తల్లీ తండ్రులు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు , పొంగులేటి మాధురి





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మట్టా దంపతుల కుమార్తె కీ "శే "లు చి " మట్టా ఆశా వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకాలు స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం తల్లీ తండ్రులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయా నంద్ , సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు పొంగులేటి మాధురి శ్రీనివాస్ రెడ్డి మొక్కలు నాటిన అనంతరం కీ " శే " లు చి " ఆశా చిత్రపటానికిపూలమాలవేసి ఘన నివాళులు అర్పించినారు.

# 5న కార్యకర్తలకు రాజకీయ తరగతులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై3)సీపీఐ(ఎం) సింగరేణి మండల కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు ఈనెల 5,6 తేదిలలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) కారేపల్లి మండల కార్యదర్శి కే.నరేంద్ర తెలిపారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ కార్యకర్తలకు సైద్ధాంతిక అవగాహన, ప్రపంచ, దేశ రాజకీయ పరిస్థితులు తెల్పటానికి గాంధీనగర్లో రెండు రోజుల పాటు వివిధ అంశాలపై తరగతులు బోధించటం జరుగుతుందన్నారు. రాజకీయ, సైద్ధాంతిక అవగాహన ఉండటం వలన బూర్జువ పార్టీలు అవలంభిస్తున్న విధానాలను ఎత్తిచూపవచ్చన్నారు. ఈ తరగతులను కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జన్మదిన సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలకు డిజిటల్ వేయింగ్ మిషన్స్ వితరణ చేసిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్



బాలింతలు, గర్భిణి స్త్రీల సౌకర్యం కోసం తన డివిజన్ పరిధిలోని ఏడు అంగన్వాడీ కేంద్రాలకు కార్పొరేటర్ కన్నం వైష్ణవి తన జన్మదిన సందర్భంగా స్వంత ఖర్చులతో డిజిటల్ వేయింగ్ మిషన్స్ ని వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి దండ్రులు వారి చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అక్కడ వారికి సరైన పోషక పదార్థాలు అందిస్తారని, క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తారని వారి సేవలను కొనియాడారు. వారి సూచన మేరకు గర్భిణీల కు, బాలింతల సౌకర్యం కోసం ప్రతి కేంద్రానికి డిజిటల్ వేయింగ్ మిషన్స్ అందించామని, తద్వారా గర్భిణీ స్త్రీలకు అదే విధంగా పిల్లలు బరువు పరిశీలిస్తూ వారి ఎదుగుదలకు తగ్గట్టుగా బరువు చూసుకునేలా ఉపయోగపడుతుందని తెలిపారు. రానున్న కాలంలో భగవంతుని సహకారంతో మరింత సేవ చేస్తామని వారు తెలిపారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో %జఞూా% వీరభద్రమ్మ, సూపర్ వైజర్ సత్యశీల, అంగన్వాడీ టీచర్లు నాగలక్ష్మి, రమాదేవి, శ్రీలత, శోభ, రేణుక, సంధ్య, నాగమణి మరియు నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, షేక్%ఎ% రజ్జి, బాల్దే నాగేశ్వరరావు, ఎమ్మె రామకృష్ణ, సెల్వం జ్ఞానేశ్వర్, గర్మకోటి కిషన్, గోనెల సునీత, స్థానిక మహిళలు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే బియ్యం వితరణ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై3) మండలంలోని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉసిరికాయలపల్లి సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి అమీర్ కుటుంబానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్ ఒక క్వింటా బియ్యంను వితరణ చేశారు. సంస్మరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే అందించిన బియ్యం ను కాంగ్రెస్ నాయకులు అమీర్ కుటుంబానికి గురువారం అందజేశారు.ఎమ్మెల్యే ఫోన్లో అమీర్ కుటుంబాన్ని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి టోనీ,నాయకులు భీముడు నాయక్, బోడ సెత్రాం,రెడ్డబోయిన శ్రీనుగుగులోత్ రాజు,రెడ్డబోయిన జగ్గయ్య,బోడ రవి, లకావత్ గోపి,ఇస్లావత్ శంకర్,ఉడుగుల వెంకటేశ్వర్లు,తాంద్ర కార్తీక్,బర్మవత్ భారతి,పొడుగు శ్రీను, గుంపిడి నాగేశ్వరరావు,దాసరి మల్లయ్య,డాక్టర్ రఫీ, హమీద్,భూక్యా మాన్సింగ్, గుగులోత్ బాబు,డాక్టర్ గుగులోత్ మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరానికి ధీటుగా మండల హెడ్ క్వార్టర్ అభివృద్ధి....

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి , -గత 18 నెలల కాలంలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి 1500 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు,-కూసుమంచి మండలంలో 5.5 కోట్లతో జూనియర్ కళాశాల నిర్మాణం,-ఆర్థిక పరిస్థితి బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు, -కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రిపొంగులేటి**

**కూసుమంచి, సూర్య మేజర్ న్యూస్ జూలై- 03:** నగరాలకు ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రి, కూసుమంచి మండలంలో ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.ధర్మతండా గ్రామంలో 36 లక్షలతో కూసుమంచి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ధర్మతండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతుల పనులకు, లోక్యాతండా గ్రామంలో ఒక కోటి 26 లక్షలతో లోక్యాతండా నుండి ధర్మతండా వరకు, ఒక కోటి 16 లక్షలతో లోక్యాతండా నుండి అగ్రహారం వరకు చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, కోక్యాతండా గ్రామంలో 2 కోట్ల 90 లక్షలతో కోక్యాతండా నుండి వీర్యాతండా వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గన్యాతండా గ్రామంలో 3 కోట్ల 30 లక్షలతో గన్యా తండా నుండి మోటాపురం వీరన్న స్వామి టెంపుల్ వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కూసుమంచి గ్రామంలో 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులకు, ఖమ్మం - కోదాడ, కూసుమంచి, నేలకొండపల్లి పట్టణ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేయు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.కోక్యా తండాలో నిర్మాణంలో ఉన్న బాణోత్ సురేష్, భూమిక ల ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంత్రి పరిశీలించారు. ని ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వ ం నుండి ఉచితంగా ఇసుక అంది స్తున్నట్లు, నిర్మాణం పూర్తి అయిన వాటికి దశల వారిగా ప్రతి సోమవారం విడతలుగా నేరుగా లబ్దిదారుని ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కూసుమంచి, నేలకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ లలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, జంక్షన్ అభివృద్ధి పనులు కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని, ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను తయారు చేస్తామని అన్నారు.కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అంతర్గత రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కరించామని, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా మంజూరు చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సుమారు ఐదున్నర కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు.గత 18 నెలల కాలంలో ధర్మతండా గ్రామంలో 22 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు పూర్తి చేశామని, 20 లక్షల రూపాయలతో గిరిజన శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు, లోక్యతండా గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి, 4 లక్షల రూపాయలతో త్రాగు నీటి సరఫరా పనులు, కొక్యా తండా లో 14 లక్షలు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, 12.35 లక్షలతో అంగన్వాడీ భవనం, 10 లక్షలు ఖర్చు పెట్టి మంచినీటి సమస్య తీర్చుకున్నామని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత 18 నెలల కాలంలో సుమారు 1400 నుంచి 1500 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసుకున్నామని తెలిపారు. ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడినందున ఇంత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం



పెంచామని, రైతులకు 21 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రుణ మాఫీ చేశామని అన్నారు.గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయ లను రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకు గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్నదని అన్నారు. అర్హులైన పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తుందన్నారు .కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, శంఖుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ మిషన్ భగీరథ వాణిశ్రీ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, విద్యుత్ శాఖ ఏడిఇ లోక్యా నాయక్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా అందించాలి....

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-మున్నేరు నది ఖమ్మం నగరానికి ప్రమాద హెచ్చరికల ఎస్.ఓ.పి. సిద్ధం, -3 నెలల పాటు నీటి వనరుల రిపోర్టింగ్ షెడ్యూల్ తయారు చేయాలి**
**-విపత్తుల సన్నద్ధతపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):** వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా అందించాలని, ఆ దిశగా పటిష్ట వ్యవస్థను జిల్లాలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి విపత్తుల సన్నద్ధతపై సంబంధిత అధికారులతో గురువారం సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విపత్తుల గురించి మనకు ఎంత త్వరగా తెలిస్తే అంత త్వరగా ప్రజల సంరక్షణకు చర్యలు తీసుకోవచ్చని అన్నారు. వరద అంచనా వ్యవస్థ కట్టుదిట్టంగా పని చేయాలని, నీటి వనరుల్లో నీటి నిల్వలు, పైన ఉన్న మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షాలు, వస్తున్న వరద వివరాలను నీటి పారుదల శాఖ అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు.భద్రాచలంలో వరద ఉధృతి సంబంధించి పకడ్బందీ వ్యవస్థ ఉందని, భద్రాచలం వద్ద వరద వివరాలు ప్రతి గంటకు తెలుస్తాయని, ఆ దిశగా ఖమ్మం జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని, వరద ఉధృతి ఎప్పటికప్పుడు



సమర్థవంతంగా అంచనా వేయాలని అన్నారు. తీర్థాల, మున్నేరు, ఆకేరు, తదితర వాటి వద్ద నీటి ప్రవాహం, నీటి నిల్వ ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని అన్నారు. జిల్లాలో అవస రమైన చోట వాటర్ గేజ్ ఏర్పాటు చేయాలని అన్నా రు. గత వరదలను దృష్టి లో ఉంచుకొని మన జిల్లాకు వరద ఎంత వస్తుంది అనే సమాచారం ముందుగానే అందేలా చూడాలని, దీనికి సంబంధించి బాధ్యతలను నీటిపారుదల శాఖకు అప్పగిస్తూ మెమో జారీ చేయాలని అన్నారు.జిల్లాలో ఉన్న నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారు చేసి, ప్రతి నీటి వనరుల పరిస్థితులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. వాటర్ గేజ్ జిల్లాలో ఎక్కడ పెద్దారు వంటి వివరాలను, రాబోయే 3 నెలల పాటు రిపోర్టింగ్ షెడ్యూల్ సిద్దం చేసి సోమవారం నాటికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు.విపత్తుల సమయంలో ప్రజలకు కమ్యూనికేషన్ చాలా వేగంగా జరగాలని అన్నారు. మున్నేరు నది ఖమ్మం



నగరానికి మొదటి, రెండవ, మూడవ ప్రమాద హెచ్చరికలు ఎప్పుడు జారీ చేయాలి, ఏ హెచ్చరిక సమయంలో ఏ ప్రాంతాలు ముంపుకు గురవుతాయి, ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఎస్.ఓ.పి. సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద విపత్తు నిర్వహణ బాధ్యత అధికంగా రెవెన్యూ వ్యవస్థపై ఉంటుందని, అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న నీటి వనరులను పరిశీలించి తెగిపోకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఇ. ఎం. వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, ఖమ్మం ఆర్డిఓ జి. నరసింహారావు, ఇర్రిగేషన్ డి.ఇ. లు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసిల్దార్ లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విపత్కర సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలి

-అందుబాటులో అయిదు డీడీఆర్ఎఫ్ బృందాలు , -జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

-డీడీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ, 6 వ బెటాలియన్ టిజిఎస్ పి అధికారులతో సమీక్షా

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-





రాబోయే వర్షాల దృష్ట్యా సంభవించే వరదలలో ప్రమాదవశాత్తు చిక్కుకున్న బాధితులను రక్షించడానికి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయిదు డీడీఆర్ఎఫ్ బృందాలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వీలుగా అన్ని శాఖలతో సమన్వయం పాటిస్తూ ముందుకెళ్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు, 6వ బెటాలియన్ టీజీఎస్పీ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రత్యేకంగా శిక్షణను పొందిన డిడిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గోదావరి నది వరదలు సంభవించినప్పుడు నదీ పరివాహక ప్రాంతాలలో నివసించే లోతట్టు ప్రాంత ప్రజలను సంరక్షించడానికి ఈ బృందాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయన్నారు. రెస్క్యూ సమయంలో అవసరమయ్యే లైవ్ జాకెట్స్, లైఫ్ బాయ్ రింగ్స్, బోట్ పెడల్స్, రోప్స్, ఇతర సామాగ్రి మొత్తాన్ని ఈ బృందాలకు సమకూర్చడం జరిగిందన్నారు. జిల్లాలో ఏ ప్రాంతంలో ఎలాంటి విపత్తు ఎదురైనా అక్కడి బాధితులను సంరక్షించేందుకు సమన్వయంతో అన్ని శాఖల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రానున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంత ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విపత్కర సమయాల్లో డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) నరేందర్, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి క్రాంతి కుమార్, 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్, ఆపరేషన్స్ ఆర్ఐ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు వెంకటరెడ్డి



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – జూలూరుపాడు గ్రామ పంచాయతీకి చెందిన గార్లపాటి సైదమ్మ కు ఇందిరమ్మ మంజూరయింది. గురువారం ఆమె ఇంటి నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. మండల హౌసింగ్ ఏఈ గాడ్విన్ పర్యవేక్షణలో ముగ్గు పోసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ లకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారురాలు సైదమ్మ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి హాజరై శంకుస్థాపన చేసిన లేళ్ల వెంకటరెడ్డి ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఖాదర్ మియ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, మండల నాయకులు నర్వినేని పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మోదుగు రామకృష్ణ, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పురస్వపురపు శ్రీను, పోతురాజు నాగరాజు, వేల్పుల నరసింహారావు, మంద నరసింహారావు, సురేష్, ఎలకపల్లి నరేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలతోనే మానవాళి మనుగడ సాధ్యం -డిఎఫ్ఓ కృష్ణ గౌడ్



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – మొక్కలతోనే మానవాళి మనుగడ సాధ్యమని డిఎఫ్ఓ కృష్ణగౌడ్ అన్నారు. బూర్గంపాడు మండలంలో ఆయన గురువారం విస్తృతంగా పర్యటించారు. సందెల్లపాడు నర్సరీతో పాటు సారపాక,ఇరవెండి ప్లాంటేషన్లను ఆయన పరిశీలించారు. మొక్కలను పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతేడాది నాటిన మొక్కల ఎదుగుదలను ఆయన పరిశీలించారు. మొక్కల సంరక్షణకు సమిష్టిగా కృషి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్వో రమేష్, డీఆర్వో సుజాత, ఎఫ్బీఓ భీమ్ చంద్రనాయక్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్ లు వద్దు..పేపర్,గుడ్డ సంచులే ముద్దు..

-ప్రపంచ ప్లాస్టిక్ నివారణ దినోత్సవం సందర్భంగా వినూత్న కార్యక్రమం

-ప్లాస్టిక్ ను నిషేధించాలని గ్రామాల్లో పర్యటించిన తిప్పర్తి శివ





జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–

జూలూరుపాడు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి తిప్పర్తి శివ అంతర్జాతీయ ప్లాస్టిక్ నివారణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ ను నిషేధించాలని వేసుకున్న దుస్తులపై రాసుకుని విన్నూత రీతిలో ప్రచారం నిర్వహించారు. మండలంలోని పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రికార్డ్ అసిస్టెంట్ గా తిప్పర్తి శివ విధులు నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శివ గురువారం ఒక్కరోజు ఉపవాస దీక్ష బూని జూలూరుపాడు, పాపకొల్లు, బచ్చుల కోయగూడెం, అన్నారుపాడు, గుండెపుడి గ్రామాల్లో కాలినడకన ప్లకార్డులు చేత భూమి ప్రదర్శిస్తూ పర్యటించారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు, గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ వస్తువులు,సంచుల ఉపయోగించడం వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. శివ మాట్లాడుతూ ప్లాస్టిక్ తో తయారైన వస్తువులు, కవర్లు భూమిలో కలిసి పోవడానికి అనేక వందల సంవత్సరాలు పడుతుందని, భూమిలో ప్లాస్టిక్ కలిసి పోకపోవడం వల్ల పశువులు మూగజీవాలు వాటిని తిని మృత్యువాత పడుతున్నాయన్నారు. ప్లాస్టిక్ ను కాల్చడం వల్ల అది విషవాయువుగా మారి పర్యావరణానికి తీవ్రంగా హాని జరుగుతుందని పేర్కొన్నారు. మన చుట్టుపక్కల ఉన్న ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని,తద్వారా పర్యావరణాన్ని రక్షించిన వారిలో భాగస్వాములవ్వాలని తిప్పర్తి శివ కోరారు. శివ చేపట్టిన దీక్షకు ఆరోగ్య జీవన యాత్ర బృందం,మార్నింగ్ వాకర్స్ క్లబ్ సభ్యులు,ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం శివకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దయానంద్, వేల్పుల నరసింహారావు, బోస్,పెండ్యాల నరేష్, బండ్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరి నవీన్, వల్లోజు రమేష్, వందనపు కమలాకర్, ఉసికెల భాస్కర్, మద్దిన్ని కిరణ్, ఎదులాపురం గోపాల్ రావు,షేక్ బుడెన్, ప్రేమ్, తాళ్లూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## భాధ్యతలు స్వీకరించిన టాస్క్ ఫోర్స్ ఏసిపి, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్





ఖమ్మం సూర్య బ్యూరో టాస్క్ ఫోర్స్ ఏసిపి గా సత్యనారాయణ,ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఇన్స్పెక్టర్గా చిట్టిబాబు భాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయం లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# అక్కా నీ బిడ్డ ఆరోగ్య బాధ్యత నాది...!

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్



మంచం మీద అచేతన స్థితిలో ఉన్న పరశురాం కూతురు సింధు ఆరోగ్య పరిస్థితి గురించి సింధు తల్లి లలితను అడిగి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలుసుకున్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా ధర్మతండాలో ఇటీవల మృతి చెందిన పరుశరామ్ కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పరశురాం కుమార్తె ఆరోగ్య పరిస్థితిని అతని భార్య లలితను అడిగి తెలుసుకున్నారు. మంత్రి ముందు లలిత కన్నీటి పర్యాంతమై తన బాధను చెప్పుకున్నారు. వెంటనే మంత్రి పొంగులేటి స్పందించి ఎంపీ రఘురాం రెడ్డి, తాను కలిసి స్వయంగా హైదరాబాద్ హాస్పిటల్ కి వచ్చి డాక్టర్ల తో మాట్లాడి వైద్యం చేపిస్తామని హామీ ఇచ్చారు. అంతేగాక ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ బిల్లులన్ని మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. అధైర్య పడకు అక్కా నేను అండగా ఉంటానని చూసుకుంటనని హామీ ఇచ్చారు.

# అభివృద్ధికి ఆటంకం లేకుండా అధికారులు పనిచేయాలి



**అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండలాలలో జరుగుతున్న అభివృద్ధికి ఆటంకం కలగకుండా ప్రజా సమస్యలు పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని గండుగులపల్లి లోని ఆయన నివాసంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో, స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగుతున్న అభివృద్ధి పనులలో ప్రజలతో ఇబ్బందులు ఎదురైనప్పుడు సున్నితంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. దమ్మపేట పట్టణంలో డివైడర్ల పనులు పూర్తి అయినా వెంటనే డివైడర్ల మధ్యలో పూల మొక్కలను నాటాలని అధికారులకు సూచించారు. సాధ్యమైనంతవరకు రైతులు జామాయిల్ మొక్కలను పెట్టకుండా ఆ స్థానంలో పామాయిల్, పంటలు సాగు చేసే దిశగా రైతులను అధికారులు ప్రోత్సహించాలన్నారు. జామాయిల్ వలన భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయ రంగానికి హాని జరిగే అవకాశం ఉందని ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు. ఈ క్రమంలోనే అశ్వరావుపేట పట్టణంలోని రింగ్ రోడ్డు పరిధిలో రోడ్డు పక్కన ఆక్రమణలకు గురికాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రామన్నగూడెం భూముల విషయంలో 2014 కంటే ముందు ఉన్న వారి భూములలో వెదురు, జీడి, మొక్కలను పెంచేలా అటవీ అధికారులు రైతులను ప్రోత్సహించాలని కొత్త గా అడవులను



నరికితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అశ్వరావుపేట లోని దొంతికుంట చెరువు ఆక్రమణలను తొలగించి సుందరవదనంగా తీర్చిదిద్దాలని మురుగునీరు చెరువులోకి వెళ్లకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, రానున్న కాలంలో సీతారామ ప్రాజెక్టు నుంచి వచ్చే నీరును చెరువులోకి వెళ్లేలా చేసి చెరువును నిండుకుండలా ఉండే బాధ్యతను అధికారులు తీసుకోవాలని అన్నారు. అశ్వరావుపేట హైవే మార్గంలో పెద్ద పెద్ద గోతులు ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు ఏమి చేస్తున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. గుబ్బల మంగమ్మ తల్లి ఆలయానికి వెళ్లే భక్తులు అతిగా ప్లాస్టిక్ వాడటం చేత పర్యావరణం దెబ్బతింటుందని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా అధికారులకు చర్యలు చేపట్టాలని అన్నారు. గుబ్బల మంగమ్మ తల్లి ఆలయానికి వెళ్లే రహదారిలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి ప్లాస్టిక్ నిషేధం పై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమీక్షలో పలు శాఖల అధికారులతో పాటు ఆయిల్ ఫెడ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఏం సి మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, యువనాయకుడు కాసాని నాగప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రా వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# మోటారు కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**కార్మికుల అధ్యక్షుడు షేక్ మస్తాన్..**



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండలంలో ఉన్న మోటార్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మోటారు కార్మికుల మండల అధ్యక్షుడు షేక్ మస్తాన్ కోరారు. ఈ మేరకు అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణను గండుగులపల్లి లోని ఆయన క్యాంప్ ఆఫీస్ వద్ద మస్తాన్ గురువారం కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్నిఎమ్మెల్యే కు అందజేశారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ మోటార్ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. ఈ క్రమంలోనే మోటారు కార్మికుల కార్యాలయానికి స్థలాన్ని కేటాయించాలని వృద్ధాప్యంలో ఉన్న కార్మికులకు పెన్షన్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కదార్ల శ్రీనివాస చారి, రొక్కాల అనిల్, పాల్గొన్నారు.

# జఈనెల 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**జేఏసీ నాయకుల పిలుపు**

**ఏరియా వర్క్ షాప్, సివిల్ కార్యాలయంలో గేట్ మీటింగ్**





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9 న జరిగే సమ్మె ను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్, సివిల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ, ఐఎన్టియూసి, సిఐటియు, టిబిజికెఎస్ నాయకులు హాజరైయ్యారు. కొత్తగూడెం ఏరియా, ఏరియా వర్క్ షాప్ ఐఎన్టియూసి పిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష అధ్యక్షతన జరిగిన జేఏసీ మీటింగ్ లో ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏఐటియుసి, సెంట్రల్ కమిటీ మెంబర్ జి.వీరస్వామి, సిఐటియు, బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. 44 కోడ్స్ లను 4 కోడ్స్‌గా కుదించి, విభజించి, కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని, దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేపట్టాలని డిమాండ్ చేశారు. కరిమికుల భవిష్యత్తు, వారి పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని, సింగరేణి సంస్థను కాపాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర, ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ ఎండి గౌస్, బ్రాంచ్ కార్యదర్శి మేంగని అశోక్, సెంట్రల్ నాయకులు, పోశం శ్రీనివాస్, ఎం కొమురయ్య,సంఘవీర ఐమంత్స్, వెంకటస్వామి, పిట్ కార్యదర్శులు కె.నటరాజ్ ఈ మోహన్ రెడ్డి, రవికుమార్, సాంబమూర్తి, పిట్ కార్యదర్శులు మధు కృష్ణ, ఎస్కె హుమాయిన్, సంధబోయిన శ్రీనివాస్, రాజ్ కుమార్, గుమ్మడి మురళి, గుమ్మడివీరయ్య, బాబుదిన్, చందులాల్, వెంకట దుర్గ, పి. కృష్ణ, గోపాల్, మహేశ్వరరావు, సముద్రాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9న దేశవ్యాప్త సమ్మెకు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు

**తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్**

**లక్ష్మీదేవి పల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** కేంద్రంలో బిజెపి అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక,రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ వాంకుడోత్ అమర్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలను కాలరాస్తోందని ఆరోపించారు. లేబర్ కోడ్ ల పేరుతో కార్మిక హక్కులను సమాధి చేస్తూ మరోవైపు దేశ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా నూతన రైతు చట్టాలను ప్రవేశ పెడుతూ అంబానీ, ఆదానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 12 గంటల పని విధానంగా చట్టాల్లో మార్పులు చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని నూతన పాలసీని రూపొందించిందన్నారు. బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కార్మికులు,శ్రామికులను బానిసలుగా మార్చే విధంగా కుట్రలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాదిమంది గిరిజనులు, దళితులు, బలహీనవర్గాలు, పేదలు ఆధారపడి జీవిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలనే కుట్రతో 2025 బడ్జెట్లో గతంలో ఎన్నడు లేని విధంగా కోత పెట్టిందని విమర్శించారు. తరతరాలుగా అటవీ, పోడు భూముల పై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీ గిరిజనులను అడవుల నుండి బలవంతంగా గెంటి వేసే విధంగా అటవీ సంరక్షణ నియమాల చట్టం 2023 పేరుతో తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో జీవో నెంబర్ 49 పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వేలాది మంది ఆదివాసి గిరిజనులను అడవుల నుండి బలవంతంగా గెంటివేసేందుకు పూనుకుందని అన్నారు. భారత రాజ్యాంగంలో



ఆదివాసి గిరిజనులకు ఉన్న హక్కులతో పాటు 5, 6 వ షెడ్యూల్ ప్రాంత హక్కులు, చట్టాలపై దాడిని తీవ్రతరం చేసిందని అన్నారు. శతాబ్దాలుగా ఆదివాసీ గిరిజనులు ఆచరిస్తూ వస్తున్న సంస్కృతి, ఆహార అలవాట్లు, ఆచారాలపై మూక దాడులు చేస్తూ బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఆ ర్ ఎ స్ ఎ స్ , విశ్వహిందూ పరిషత్ వంటి సంస్థలు హత్యలకు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుస్మృతిని ప్రవేశపెట్టాలనే ఉద్దేశంతోనే ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబలే సోషలిస్టు,సెక్యులరిజం అనే మౌలిక సూత్రాలను రాజ్యాంగం నుండి తొలగించాలనే వ్యాఖ్యలు చేశారన్నారు. గత పది సంవత్సరాలు కాలంలో కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను క్రమంగా నిర్వీర్యం చేసి రద్దు చేయాలనే కుట్రలో భాగంగానే ప్రభుత్వ రంగంలోని సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతోందన్నారు. ఆదివాసి గిరిజన సంస్కృతి పై మనువాద సంస్కృతిని బలవంతంగా రుద్ది హైందవీకరించేందుకు పూనుకుందన్నారు.ఇటువంటి నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక రైతు ప్రజా సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా గ్రామాలు,మండలాలు, పట్టణాలు,జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున జరుగుతున్న ప్రదర్శనలో గిరిజన హక్కుల సాధన కోసం గిరిజనులు, గిరిజన సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# సాదిక్ ఆలీ సేవలు చిరస్మరణీయం- ఎమ్మెల్యే రాగమయి దయానంద్

**- ప్రైవేట్ పాఠశాల వద్దు- ప్రభుత్వ పాఠశాల ముద్దు ఉషా సాదిక్ ఆలీ**



**కల్లూరు జులై03( సూర్య న్యూస్):**

తోపుడు బండి సాధిక్ ఆలీ సేవలు చిరస్మరణీయమని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. తోపుడు బండి ఫౌండర్ దివంగత సాధిక్ ఆలీ జన్మదిన సందర్భంగా ఆయన భార్య ఉషా సాధిక్ ఆలీ, కుటుంబ సభ్యులు ప్రభుత్వ పాఠశాలలకు సుమారు నాలుగు లక్షల రూపాయల విలువైన డ్యూయల్ డెస్క్ సాదిక్ ఆలీ జ్ఞాపకార్థం వితరణ చేయడం జరిగింది. ఉర్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాదిక్ఆలీ సేవలు చిరస్మరణీయమని, ఎంతో ఉన్నత ఆలోచన ఉంటే నే ఇలాంటి సేవలు సాధ్యమని తోపుడు బండి ఫౌండేషన్ ద్వారా కల్లూరు మండలం వ్యాప్తంగా గత కొన్ని సంవత్సరాలుగా అన్ని ప్రభుత్వ స్కూళ్లలో పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, షూస్ ,బెల్టులు, నోట్ బుక్స్,సైకిల్స్ అందించారని అలాంటి మహెూన్నత వ్యక్తి మన మధ్య లేకపోయినా కూడా ఆయన సతీమణి ఉషారాణి ఆయన చేసిన సేవలు కొనసాగిస్తూ ఈరోజు కల్లూరు మండలం లో కొర్లగూడెం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు 16,ప్రాథమిక పాఠశాలఎంపీపీ ఎస్ కల్లూరు కు18,ప్రాథమిక పాఠశాల ఖాన్ ఖాన్ పేట కు21డ్యూయల్ డెస్క్ లు సుమారు 4 లక్షల విలువైనవి అందజేశారని అన్నారు. తన భర్త సాధిక్ ఆలీ మరణించినా కూడా, ఆయన ఆశయాలను ఉన్నత ఆలోచనలతో వ్యయ ప్రయాసలు లెక్క చేయకుండా వారు చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శనీయమని తోపుడు బండి ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ఉషా షాది కాళీ మాట్లా డుతూ నా భర్త చేసే సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎంత ఖర్చైనా కూడా వెనకాడే ప్రసక్తి లేదని నా ఉద్యోగ అనంతరం కూడా పూర్తిగా తోపుడు బండి సేవలో నిమగ్నమై ఉంటానని, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆలకుంట నరసింహారావు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, ధారా రంగ, బైర్ల కాంతారావు, మట్టా రామకృష్ణ,దాయాల కిషోర్ దత్, సాధిక్ ఆలీ కుటుంబం సభ్యులు, తోపుడు బండి సైన్యం, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ను సన్మానించిన పలు పార్టీల నాయకులు.....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

నూతనంగా మండల కేంద్రంలో తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన టి కరుణాకర్ రెడ్డి ని చింతకాని తెలుగుదేశం పార్టీ మండల కమిటీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు మండల కార్యదర్శి మండల ఉపాధ్యక్షులు నమ్మక రామారావు కార్యనిర్వాహ కార్యదర్శి కూచిపూడి సుధాకర్ కోశాధికారి మల్లెల సత్యనారాయణ సీనియర్ నాయకులు గంట సత్యనారాయణ లచ్చగూడెం గ్రామ అధ్యక్షులు గురజాల మాధవరావు టిడిపి క్రియాశీలక సభ్యులు కూచిపూడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**మండల బిజెపి ఆధ్వర్యంలో......**

మండల తహశీల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన నూతన తహశీల్దార్ టీ కరుణాకర్ రెడ్డి ని చింతకాని మండల భారతీయ



జనతా పార్టీ తరపున మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొండా గోపి ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య సీనియర్ నాయకులు కోరిపల్లి శ్రీను అనగాని రామారావు అనంతరెడ్డి మరియు ఉపాధ్యక్షులు బక్క సత్యమూర్తి, పర్సగాని ఎల్లయ్య కొండా వెంకన్న యువమోర్చ మండల అధ్యక్షులు సతేనపల్లి గోపి నాయకులు చింతాల తాతారావు పులి ప్రవీణ్ పంది నితీష్ వలనుకొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# నానో యూరియాను రైతులు సమర్థవంతంగా వినియోగించుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

నానో యూరియాని రైతుల సమర్థవంతంగా వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బోనకల్, చిరునోముల, రావినూతల, బ్రాహ్మణపల్లి, రామాపురం, కలకోట గ్రామాలలో నానో యూరియా వాడకంపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నానో యూరియా అనేది నత్రజని ఎరువు అని పంటలకు అవసరమైన పోషకాలను అందిస్తుందని, సాంప్రదాయ యూరియా కంటే తక్కువ పరిమాణంలో ఉపయోగించబడుతుందని, ఇది రవాణా మరియు నిల్వ సులభతరం చేస్తుందన్నారు. పంట దిగుబడులను పెంచడంలో సహాయపడుతుందన్నారు. పర్యావరణానికి తక్కువ హానికరమైనదని, ఎందుకంటే ఇది నేల మరియు నీటి



కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు. నానో యూరియా వాడకం వల్ల రైతులకు ఖర్చు తగ్గుతుందన్నారు. పంట ఉత్పత్తుల పోషక విలువలను పెంచుతుందని పేర్కొన్నారు. పంట ఉత్పాదకతను పెంచి, పంట సాగు ఖర్చు తగ్గించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, పండగ అనూష, మరీదు త్రివేణి, షేక్ హుస్సేన్ సాహెబ్, గోగుల హరికృష్ణ, నాగినేని నాగసాయి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పోట్రు జన్మదిన వేడుకలు

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి**

**కల్లూరు సూర్య న్యూస్ జూలై 3 :**

మున్సిపాలిటీ పరిధిలో గల వ్యవసాయ మార్కెట్ యార్డులో యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ల ప్రధాన అనుచరులు గ్రామ యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్రు చక్రి జన్మదిన వేడుకలను గురువారం అభిమానుల నడుమ జరిగాయి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని



కార్యాల యంలో భారీ కేకులు కట్ చేసి అనంతరం స్వీట్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు వేణుగోపాలస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ దారా రంగా యర్ర బోయినపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దంపతుల ప్రధాన అనుచ రులు సొసైటీ డైరెక్టర్లు డైరెక్టర్ పోట్రు అర్జునరావు, దొడ్డపునేని శ్రీనివాసరావు మట్టా ప్రధాన అనుచరులు యర్రబోయినపల్లి యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగట్ల పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని జిల్లా బీసీ శాఖ అధికారికి అందించిన బీసీ సంక్షేమ సంఘం

**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు బీసీ సంక్షేమ శాఖ ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారిని శ్రీమతి జ్యోతి కి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి నాటికి పూలే చిత్రపటాలను జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అందిస్తామని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం నాడు ప్రారంభించామని అందులో భాగంగానే నేడు ఖమ్మంలోని కలెక్టర్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా ప్రత్యేక అధికారిని శ్రీమతి జ్యోతి ని కలిసి చిత్రపటాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెడేపల్లి కృష్ణమాచారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, మహిళా విభాగం అధ్యక్షురాలు నలమాస సుగుణ,ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు వేల్పుల కృష్ణయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీని లేకుండా చేయడమే బిజెపి లక్ష్యం....సీపీఎం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**





ఖమ్మం రూరల్ వామపక్షాల పోరాట ఫలితంగా ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకాన్ని లేకుండా చేయటమే బిజెపి లక్ష్యమని వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు అన్నారు.మండలంలోని కస్నాతండా గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ మహాసభ గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించారు.వ్యవసాయ కార్మికులను ఐక్యం చేసి ప్రభుత్వంపై ఆందోళనలు,పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం కస్నాతండా వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్ష కార్యదర్శులుగా ఆవిరేణి నాగరాజు,గురవయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐదుగురితో గ్రామ కమిటీ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాబు,ఆవిరేణి కోటయ్య, దొడ్డ భారతమ్మ,భూక్య నాగేశ్వరరావు,వడ్లమూడి మల్లయ్య,ఊరుబండి చంద్రయ్య,భూక్య సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చక్రీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



**కల్లూరు సూర్య న్యూస్ జూలై 3 :**

మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల ముఖ్య అనుచరులు గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నేత పోట్రు చక్రీ జన్మదిన వేడుకలను కోర్లగూడెం లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ను జరుపుకొని చక్రీకి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆమె సొసైటీ డైరెక్టర్ పోట్రు అర్జునరావు కు కేక్ తినిపించారు అంతే కాకుండా ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి కీ కూడా కేక్ తినిపించారు ఈ కార్యక్రమంలో ఏయంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆళ్లకుంట నరసింహారావు ధారా రంగ పోట్రుఅర్జున్ రావు దొడ్డపు నేను శ్రీనివాసరావు నల్లగట్ల పుల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీచౌక్ శ్రీ వరప్రదాత షిర్డి సాయిబాబా మందిరములో బాబా వారికి వివిధ రకాల పుష్పాలతో పుష్పాభిషేకం





**ఖమ్మం సూర్య కల్చరల్ న్యూస్**

ఖమ్మం గాంధీచౌక్ శ్రీ వరప్రదాత షిర్డి సాయిబాబా వారి మందిరము 15వ గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా గురు వారం దీక్షాపరులు మరియు భక్తులచే వివిధ రకాల పుష్పాలతో "ఊరేగింపు ఆలయం దగ్గర నుండి మొదలై హార్క్ ల బావి , పి ఎస్ ఆర్ రోడ్డు , రాఘవ థియేటర్ మీదుగా ఆలయానికి చేరుకుని శ్రీ సాయినాథ్ స్వామి వారికి పుష్పాలతో "అర్చన , అభిషేకం" చేశారు . అనం తరం సుదర్శన నారసింహ హెూమం" శ్రీసాయి భజన మండలి వారిచే "భజన , శ్రీ కపిలవాయి అచ్యుత రామారావు చే "భక్తి ప్రవచనము" పల్లకి సేవ" సాయి హారతులు , నీరాజన మంత్రపుష్పము , పవళింపుసేవ వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్ %ణతీ%. వేములపల్లి వెంకటేశ్వరరావు , సెక్రటరీ అర్వపల్లి నిరంజన్ , కోశాధికారి కురువెళ్ళ వెంకట జగన్మోహన్రావు , పొట్టి ప్రసాదు , కాకరపర్తి సూర్యనారాయణ , నూనె శ్రీను తదితరులు పాల్గొన్నారు .

## రేణుక ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవాలకు వేళాయె

**-ఈనెల 5న వార్షికోత్సవ వేడుక**

**-నేటి అర్ధరాత్రి నుంచి వేడుకలు ప్రారంభం**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**





మండల పరిధిలోని కేశ్వాపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవా లయ ఏడవ వార్షికోత్సవ వేడుకలకు గ్రామం సిద్ధమైంది.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా సిద్ధోగం నిర్వహిం చేందుకు గ్రామస్తులు ఏర్పాట్లు చేశారు.శుక్రవారం అర్ధరాత్రి నుంచి భక్తుల సంతర్ప ణాలతో జాతరగా బయలుదేరతారు.శనివారం ఉదయం ఏడు గంటల నుంచి మేళ తాళాల మధ్య బోనాల జాతర ప్రారంభమవుతుంది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుంది.కావున భక్తులు పెద్ద మొత్తంలో హాజరై శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆలయ కమిటీ చైర్మన్ మన్నేపల్లి భద్రయ్య భక్తులను కోరారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం- కోఆర్డినేటర్ మంగపతి రావు.

**ఎర్రుపాలెం, సూర్య మెజర్ న్యూస్:-**

మండలంలోని బనిగండ్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ 2025-26 విద్యా సంవత్సరం లో తెలంగాణ సార్వత్రిక విద్యా విధానం (ఓపెన్ స్కూల్).. పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుటకు బనిగండ్లపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రం నుండి ఓపెన్ స్కూల్ చదువుటకు అడ్మిషన్లు జరుగుచున్నవి అని, ఇన్చార్జి మంగపతి రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్ 9440728543 సంప్రదించగలరు.

## ఈనెల 9ను జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**గుమస్తాల సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు యాకయ్య**





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం త్రీ టౌన్ ఈ నెల 9న జరిగి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని గుమస్తాల సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు యాకయ్య పిలుపునిచ్చారు. సార్వత్రిక సమ్మె ను జయప్రదం కోరుతూ ఈరోజు వివిధ షాపింగ్ మాల్ సమ్మె నోటీసులు ఇచ్చి బంద్ ప్రచారం నిర్వహించారు అనంతరం బండారు యాకయ్య గారు మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల కనీస వేతనం 26000 ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కనీస వేతనాలు అమలు కాకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు పెరిగిన ధరలు కనుక్కునంగా జీతాలు రాకపోవడం వల్ల కుటుంబాలు పోషించలేకపోతున్నారని ఆరోపించారు కార్మికుల హక్కులకు పూర్తిగా యజమాన్యాలకు అప్పగించడంలో భాగంగా కార్మికుల చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లాగా తెస్తుందని విమర్శించారు రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రాల్లోని బిజెపి ప్రభుత్వం విఫ్లమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు త్రీ టౌన్ నాయకులు వేల్పుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిదకంటి చిన్న వెంకటరెడ్డి పిలుపు**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**




జూలై 9న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయ ప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిదకంటి చిన్న వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం రూరల్ మండల కౌన్సిల్ సమావేశాన్ని తద్దె రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతు సంఘాలు అన్నీ కలిసి సంయుక్త కిసాన్ మోర్చాగా( కే .ఎస్. ఎం) ఏర్పడి సమ్మెను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు అసంఘటిత చట్టాలను రద్దు చేయడం కుట్ర పూరిత అంశం అని ధ్వజం ఎత్తారు. కార్పొరేట్ శక్తులకు మేలు చేసేందుకే మోడీ ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు ఆరోపించారు. గతంలో సైతం నల్ల చట్టాలను రైతులు ఏ విధంగా ప్రతిఘటించామొ మరల అదే పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. పంటల బీమా తో పాటు స్వామినాథన్ కమిషన్ ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మామిడి సుదర్శన్ రెడ్డి కార్యదర్శి ఏలూరి భాస్కర్ జిల్లా నాయకులు యడ్లపల్లి శంకరయ్య వెన్నం భాస్కర్ సిపిఐ మండల కార్యదర్శి సుధాకర్ రైతు సంఘం మండల నాయకులు వెంపటి సురేందర్ మిడికంటి పెద వెంకటరెడ్డి, ధనమూర్తి రమేష్ ,మామిండ్ల నిరంజన్ రెడ్డి, బొడ్డు ఉపేందర్, లక్ష్మి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జై బాపు, జై బీమ్,జై సంవిదాన్ అభియాన్ కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర

**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-**




మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ అభియాన్ కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర ను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ యన్నం పిచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ యన్నం. సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ నీలం.రవికుమార్, మండల నాయకులు శీలం వెంకటరామిరెడ్డి, దేవరకొండ రాజీవ్ గాంధీ,వేమిరెడ్డి వెంకట రెడ్డి, పెద్దమళ్ళ. మోహన్ రావు, బాణాల శ్రీనివాసరావు, నంద్రు.పురుషోత్తం బొగ్గుల వీరారెడ్డి, ఎదురు కృష్ణారెడ్డి, దాసరి మోక్షం, కంబంపాటి. లక్ష్మణ్,వేమిరెడ్డి రామిరెడ్డి, పెద్దమళ్ళ రాంబాబు,శీలం నరేందర్ రెడ్డి, మిద్దె వెంకటేశ్వర్లు, ఉప్పెల్లి. జాను, మిద్దె. ప్రసాదు, భాష, మోహన్ రావు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 04 జూలై 2025

# జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**-సిపిఐఎంఎల్ (మాస్ లైన్) వైరా డివిజన్ కార్యదర్శి కె.అర్జున్ రావు**

**వైరా సూర్య మేరి న్యూస్:ః**



జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ (మాస్ లైన్) వైరా డివిజన్ కార్యదర్శి కె అర్జున్ రావు అన్నారు. గురువారం స్థానిక విక్రమ్ భవనంలో టీయుసీఐ, సీఐటీయు, ఏఐటీయుసీ, బిఆర్.టీయు, ఐఎన్.టీయుసీ తదితర అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం టీయుసీఐ వైరా ఏరియా కార్యదర్శి యలదండి బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కె.అర్జున్ రావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జూలై 9వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో సంఘటిత, అసంఘటిత రంగంలో ఉన్నా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలు చేస్తామని బాహాటంగా ప్రకటించి అమలుకు పూనుకుంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటల పని దినంగా మార్చిందని, రాత్రి షిఫ్టుల్లో మహిళలు పనిచేయాలని నిర్ణయించిందన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో నాలుగు లేబర్ కోడ్స్ సాకుతో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ కఠినతరం చేశారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించిన కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి కార్మికుల ఐక్యంగా ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయుసీఐ నాయకులు కుదురుపాక దర్గయ్య, సీఐటీయు జిల్లా నాయకులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు, తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పుచలపతిరావు, టీయుసీఐనాయకులు కుదురుపాక దర్గయ్య గుమ్మల్లనరసింహారావు, కందులఅర్జునరావు పాల్గొన్నారు.

# జూన్ 9న జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**-నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి.**

**- కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపు పిలుపు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్**



జూన్ 9న జరుగు దేశ వ్యాప్తి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన సమావేశంలో సంఘ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉన్నదని ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతకు విచ్చనం చేసే చర్యలకు ప్రతిఘటన ఇచ్చేందుకు బిజెపి ప్రభుత్వం కోరుకుంటున్నాయని. కార్మిక వర్గ సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కూడ్లను ముందుకు తెచ్చిందని పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ను చట్టబద్ధం చేసిందని రెగ్యులర్ ఉద్యోగాలు ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చి పెట్టిందని ఈ లేబర్ కోడ్లు ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల కార్మిక సంఘటితశక్తిని బలహీనపరుస్తుందని వారు అన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను మరల పునరుద్ధరించడం కోసం బిజెపి తీవ్రమైన ప్రయత్నాలు జరుపుతుందని, నూతన మార్కెట్ విధానాన్ని తీసుకొచ్చి రైతాంగానికి నష్టం చేసే విధంగా సోమనాథ్ సిఫారసులను పక్కనపెట్టి అమలు చేయడం కోసం ప్రయత్నం జరుపుతుందని దీని వ్యతిరేకంగా ప్రజల పోరాడాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రకటించాలని, పెట్టుబడిదారులను ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి చేసినందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోర్సును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో టి యు సి ఐ జిల్లా కోశాధికారి ఆమర్లపూడి శరత్, ఏ ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామక్రిష్ణ, సి ఐ టి యు జిల్లా నాయకులు కోలికపోగు సర్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గంటా శ్రీనివాసరావు, సి పి ఎం జిల్లా నాయకులు పండు, శ్రీను, సిపిఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యోబు, రాజబాబు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# "దశదిన"కార్యక్రమంలో పాల్గొన్న అఖిల భారత యాదవ సంఘ నాయకులు

**-:మేకలల్లి బాబు యాదవ్, చిత్తూరు సింహాద్రి యాదవ్**

**వైరా సూర్యమేజర్ న్యూస్:ః-**



వైరా మండలం కేజీ సిరిపురం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మరణించడం వలన జరిగినవారి దశదిన కర్మ కార్యక్రమ లో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. , వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుమారులు కూరాకుల కొండయ్య కూరాకుల రాంబాబు పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదవులు గొర్రెల సంఘాల అభివృద్ధి గురించి చర్చించగా ముందుగా యాదవుల మంతా కలహాలు విమర్శలు మానుకొని ఐకమత్యంగా ఉండాలని, అసలే ఈ రోజులలో విభజించి పాలించు రాజకీయాలు జరుగుతున్నాయని, మనం ఐక్యంగా లేనప్పుడు ఎదుటివారు చులకనగా చేసి మాట్లాడే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని యాదవ సంఘాల అభివృద్ధి కార్యక్రమాల కోసం రాజకీయాలు వర్గాలకతీతంగా పాల్గొనాలని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన యాదవ సంఘాల హక్కుల కోసం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం జరిగిందని, మన జిల్లా తరపున అఖిల భారత యాదవ మహాసభ నాయకులతోపాటు ఇతర సంఘాల నాయకులు కూడా పాల్గొన్నారని, ఇకనుంచైనా మనమంతా ఐకమత్యంగా ఉంటే మన హక్కుల్ని సాధించుకోవచ్చని సింహాద్రి యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో గంగదేవుల నరసయ్య,బట్టు రాఘవయ్య, వాకధాని కొండలరావు ఇమ్మడి వీరభద్రం నాగనబోయిన కృష్ణ వాకధాని కోటేశ్వరరావు పొదిల రామారావు, పల్లెబోయిన శ్రీను, బంధుమిత్రులు యాదవులు తదితరులు పాల్గొన్నారు

# ప్రముఖ కవి మాల్యాశ్రీకి భోగోజు పురుషోత్తం-సముద్రమ్మ స్మారక సాహితీ పురస్కారం

**- వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావుఅంతర్జాతీయ కథల, కవితల పోటీల ఫలితాలు వెల్లడి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన కవి మాల్యాశ్రీకి ఈ ఏడాది భోగోజు పురుషోత్తం-సముద్రమ్మ స్మారక సాహితీ పురస్కారం-2025 అందజేయనున్నట్లు వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని వురిమళ్ల ఫౌండేషన్ కార్యాలయంలో గురువారం వారు మీడియాతో మాట్లాడారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కథల, కవితల పోటీల ఫలితాలను వెల్లడించారు. అదే సందర్భంలో ఈ ఏడాది కవి మాల్యాశ్రీకి భోగోజు పురుషోత్తం-సముద్రమ్మ స్మారక పురస్కారం-2025 అందజేయాలని నిర్వహణ కమిటీ నిర్ణయించిందన్నారు. త్వరలో జరుగబోయే ఫౌండేషన్ వార్షికోత్సవ సభలో మాల్యాశ్రీకి పురస్కారంతో పాటు పది వేల నగదు అందజేసి సత్కరించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో సాహిత్యరంగంలో విశేష కృషి చేస్తున్న సుప్రసిద్ధ కవులకు ఈ పురస్కారాన్ని ప్రతి ఏడాది అందజేస్తున్నట్లు తెలిపారు.

**వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీ విజేతలు వీరే**

వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల్లో 5 వేల నగదు ప్రథమ బహుమతిని రంగనాథ్ సుదర్శన్(ఇల్లందు) రాసిన 'మైలంటని మహాలక్ష్మీ' కథ గెలుచుకుంది. 4 వేల నగదు ద్వితీయ బహుమతిని యస్వీ కృష్ణ(హైదరాబాద్) రాసిన 'ఇంధనం' కథ గెలుచుకుంది. 3 వేల నగదు తృతీయ బహుమతిని జివి హేమలత(గుంటూరు) రాసిన 'గ్రహణం ' కథ గెలుచుకుంది. వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమతులను మంత్రి ప్రగడ శ్రీనివాసరావు(ఖమ్మం) రాసిన 'స్వీయ శిల్పి', పెమ్మరాజు విజయరామచంద్ర(హైదరాబాద్) రాసిన 'డక్కీ', ఎస్‌బిఎస్ శ్రీనివాస్ పోలిశెట్టి(కాకినాడ) రాసిన 'డెంజరస్ డెవిల్స్', నల్లబాటి రాఘవేంద్రరావు (హైదరాబాద్) రాసిన 'మొట్టమొదటి అడుగు', సయ్యద్ గఫార్ (హైదరాబాద్) రాసిన 'షికార్' కథలు ఎంపికయ్యాయి.

**వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీ విజేతలు వీరే**

వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో 4 వేల నగదు ప్రథమ బహుమతికి చిందం రమేష్(జగిత్యాల) రాసిన 'విషాద కావ్యం' కవిత ఎంపికైంది. 3 వేల నగదు ద్వితీయ బహుమతికి పొత్తూరి సీతారామరాజు (కాకినాడ) రాసిన 'సాగనీ పయనం' కవిత ఎంపికైంది. 2 వేల నగదు తృతీయ బహుమతికి అవ్వారు శ్రీధర్‌బాబు(నెల్లూరు) రాసిన 'జూమ్ చెయ్' కవిత ఎంపికైంది. వెయ్యి రూపాయల నగదు పొందే కన్సోలేషన్ బహుమతులకు శింగరాజు శ్రీనివాసరావు(ఒంగోలు) రాసిన 'ఆరవ శక్తి', కటుకోజ్వల రమేష్(ఖమ్మం) రాసిన 'కాలధర్మం', మామిడిశెట్టి శ్రీనివాసరావు(పశ్చిమ గోదావరి) రాసిన 'మనిషతనమై మొలకెత్తి' కవితలు ఎంపికయ్యాయి. విజేతలందరికీ త్వరలో ఖమ్మంలో జరుగబోయే వార్షికోత్సవ సభలో బహుమతులను ప్రదానం చేయనున్నట్లు వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు తెలిపారు.

# విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్యం తక్షణమే అందించాలి

**- తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్యాన్ని తక్షణమే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సత్తుపల్లి యూనిట్ విజ్ఞప్తి చేసింది. బుధవారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ తీర్మాన వివరాలను ఆ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వి.చెంచిరెడ్డి, సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి,బద్రుద్దీన్ గురువారం సత్తుపల్లిలో జరిగి సమావేశంలో తెలియచేసారు.దశాబ్ద కాలంగా విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉన్నాయని ఈ ధోరణి సరికాదన్నారు.అందరికీ ఆమోదయోగ్యమైన నగదు రహిత వైద్య చికిత్సా విధానాన్ని అమలు చేస్తూ పెండింగ్‌లో ఉన్న రిటైర్మెంట్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ కార్యవర్గ సమావేశంలో తీర్మానించినట్లు వారు వివరించారు.

# అనారోగ్యంతో మరణించిన గుత్తానాగేశ్వరరావు కుటుంబానికి
## -10,000.వేలు నాయకుల చేత ఆర్థిక సాయం అందించిన
## -గృహ నిర్మాణ,సమాచార శాఖ,రెవెన్యూ మంత్రి పొంగులేటి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధిలోని కోనాయగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన గుత్తా నాగేశ్వరరావు కుటుంబానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేయూత కార్యక్రమంలో భాగంగా క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబూరు దయాకర్రెడ్డి సూచన మేరకు గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుల చేతులు మీదుగా 10,000 వేలు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,కొడాలి గోవిందరావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, మామిడి వెంకన్న సమక్షంలో ఆర్థిక సహాయాన్ని బాధ్యత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు గ్రామ మాజీ సర్పంచ్ పెంటవళ్ళ పుల్లమ్మ,మాజీ సర్పంచ్ తురక పాపయ్య,మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పవతి,జంగం లక్ష్మీనారాయణ,గ్రామ పెద్దలు పగడాల సైదులు,బోయిన కొండలరావు,లింగబోయిన వీరస్వామి,ఆనం వెంకటరెడ్డి,గుత్తా పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ కుటుంబంకు మంత్రి అండగా ఉంటారు
## -వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ప్రతీ కుటుంబం కు రాష్ట్ర రెవిన్యూ,గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా ఉంటారని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు.మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన 15 కుటుంబాలకు రూ.10 వేల చొప్పున పీఎస్ఆర్ ట్రస్టు నుంచి అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం లో పెద్ద కొడుకు గా మంత్రి శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. మంత్రి చొరవ తో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ను లబ్దిదారులు శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు.అదే విధంగా హైద్రాబాద్ లో శుక్రవారం జరిగే కాంగ్రెస్ సభ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు,దండ పుల్లయ్య,నరసయ్య పెంటమల్ల పుల్లమ్మ,కొమ్మినేని పుష్పవతి,మేకల వెంకటేశ్వర్లు,బొడ్డు బొందయ్య,ఎం వెంకన్న,కడియాల నరేష్,గరిడేపల్లి రామారావు,గరిడేపల్లి రామారావు,కడియాల శ్రీనివాస్ రావు, బందారుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా స్థానిక రైతులకే విక్రయించాలి
## -అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు
## -రైతులు నానో యూరియా పై అవగాహన కల్పించాలి
## -మండల వ్యవసాయాధికారి.యం.రాధ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
యూరియాను స్థానిక రైతులకే విక్రయించాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం. రాధ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో డీలర్లు తో గురువారం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎరువుల ను అధిక ధరలకు విక్రయించటం, ఇతర ప్రాంతాల వారికి విక్రయించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విక్రయాల పై రిజిష్టర్లు లో తప్పకుండా నమోదు చేయాలని ఆదేశించారు.అనంతరం పైనంపల్లి గ్రామంలో నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించారు. నానో యూరియా వలన రైతులు ఆరోగ్య ంగా ఉంటారని తెలిపారు. భూమి ని కాపాడుకోవచ్చునని అన్నారు.నానో పద్ధతి ద్వారా పిచికారి చేస్తే అనేక ప్రయోజనాలు ఉన్నట్లు తెలిపారు.నానో యూరియా పై గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు ధారావత్ రాధాకృష్ణమూర్తి గెల వెంకటేశ్వరరావు రామలక్ష్మణుడు, సీఈవోలు,ఖమ్మం వెంకటేశ్వర్లు,జగదీష్, నాగేశ్వరరావు,రైతు ప్రతినిధులు వేనాపల్లి నాగేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, వై భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు చేపట్టాలి
## -టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు డిమాండ్ చేశారు. మండలం లోని వివిధ గ్రామాల పాఠశాలల్లో గురువారం సంఘం సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఖాళీలు,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మరియు స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్స్ ను ప్రభుత్వం చేపట్టాలని కోరారు.ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని కోరారు.యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ను స్థాపించి ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే ప్రయత్నం ను ప్రభుత్వం విరమించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు భాగ్యలక్ష్మి, జ్యోతి,మండల అధ్యక్షుడు పి.గోవిందరావు, బీ.రామారావు,అనిల్, చీనా,రామారావు తదితరులు పాల్గొన్నారు.

**పారదర్శకంగా సర్దుబాటు చేపట్టాలి...**
ఉపాధ్యాయులు సర్దుబాటులో ఆర్డర్ దర్శకంగా చేపట్టారని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రంజాన్ డిమాండ్ చేశారు. మండలంలోని సంఘం సభ్యత్వం నమోదు ప్రారంభించారు. ప్రభుత్వం నిబంధనల మేరకు మాత్రమే సర్దుబాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి,తోర్తి గురవయ్య, అరవింద్ కుమార్,వేణు,షరీఫ్,అరుణ,మురళి,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్స్ పై అవగాహన కార్యక్రమం




**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మం సీ.ఈ.ఓ సెర్ప్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చేయూత పెన్షన్స్ పై ఒక రోజు అవగాహన కార్యక్రమం గురువారం నాడు భక్త రామదాసు కళాక్షేత్రం నందు జిల్లా లోని అందరూ మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల యం.పి.డి.వోలు, పంచాయతీ సెక్రెటరీలు, బిల్ కలెక్టర్లు డి.ఆర్.డి.ఏ చేయూత విభాగపు సిబ్బందితో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమం లో సెర్ప్ డైరెక్టర్ గోపాలరావు చే చేయూత పెంక్షన్స్ నందు ఇనిస్టెంట్ స్పాన్, డార్మెంట్ అకౌంట్స్, డెత్ అప్డేషన్, యన్.ఎఫ్.బి.ఎస్ టెక్నికల్ ఇష్యూస్ పై శిక్షణ ఇచ్చారు,
ఈ కార్యక్రమమునకు డి.ఆర్.డి.ఓ, అడిషనల్ డి.ఆర్.డి.ఓ డి.పి.ఓ , డిప్యూటీ సీఈఓ జెడ్.పి.పి , సెర్ప్ ఎస్.పి.యం హాజరవడం జరిగినది.

# ప్లాస్టిక్ ను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ భాగ.స్వాములు కావాలి
## -సాంఘికసంక్షేమ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయ ణ




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఖమ్మం గురువారం కలెక్టరేట్. తన ఛాంబర్ కార్యాలయంలో ఎ ఉద్యోగ సిబ్బందికి ప్లాస్టిక్ నివారించే సదుద్దేశంతో నారతో తయారుచేసిన లంచ్ బ్యాగులను మరియు స్టీల్ వాటర్ బాటిల్స్.ను అందజేశారు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నియంత్రతకు కట్టుబడి ఉండి ప్లాస్టిక్. క్యారీ బ్యాగులను వాటర్ బాటిల్స్ ను వాడటం వలన వాతావరణ కాలుష్యం ఏర్పడడమే కాకుండా ఎన్నో మూగజీవాలు వాటిని తింటూ మృత్యువాత పడుతున్నాయని వాటికి కరిగే గుణం అరిగే గుణం లేనందున నీళ్లలో కలుషితమై నీటి కాలుష్యం వలన జలక్షరాలకు ముంపు వాటిల్లడమే కాకుండా భూగర్భ జలాలల్లో కూడా వ్యాపించి ఎంతోమంది అభాగ్యులు క్యాన్సర్ బారిన పడుతున్నారని ఇలాంటి ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ఏ ఒక్కరో నడుం బిగిస్తే జరిగే పని కాదని ప్రతి ఒక్కరూ ఆలోచించి ప్లాస్టిక్ ను నిర్మూలించేందుకు ప్రతి పౌరుడు నడుము బిగించాలని అప్పుడే సాధ్యపడుతుంద తెలియజేశారు ప్రతి ఒక్కరూ కూరగాయలకు వెళ్లేటప్పుడు కిరాణా సరుకులకు వెళ్లేటప్పుడు క్లాత్ సంచులను గాని నారతో తయారుచేసిన సంచులను గాని ఉపయోగించడం వలన ప్లాస్టిక్కును నియంత్రించేందుకు ఉపయోగ పడుతుందని ప్రతి ఒక్కరూ ఆలోచించాలని ప్రతి మానవుడు ఇలాగే ఆలోచన చేస్తే ప్లాస్టిక్ ని అరికట్టడం సాధ్యపడుతుందని అన్నారు